

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

మంగళవారం 20 జూన్ 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ట	కనిష్ట
నల్లగొండ	41.0	24.4
సూర్యాపేట	41.5	29.2
యాదాద్రిభువనగిరి	42.0	31.2

పొడిదుక్కిలో పత్తివిత్తనాలు విత్తొద్దు

నవతెలంగాణ -ఆలేరురూరల్

నైరుతి రుతుపవనాల ప్రవేశం ఇంకా ఆలస్యమయ్యే అవకాశం ఉండడం వల్ల రాబోయే రెండు రోజులపాటు ఎండలు , వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపిందని రైతు సోదరులు తొందరపడి పొడుదుక్కిలో పత్తి విత్తనాలు విత్తకూడదని మండల వ్యవసాయ శాఖ అధికారి పద్మజ సూచించారు. సోమవారం మండలంలోని గ్రామాల రైతులకు సూచనలు ఇస్తూ మాట్లాడుతూ రెండు మంచి వర్షాలు కురిసినంక భూమి చల్లబడి అనుకూలంగా మారిన తర్వాతనే పత్తి పంట విత్తుకోవాలన్నారు. ప్రస్తుతం చాలా ప్రాంతాల్లో 38 నుండి 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్నారు. ఈ వేడికి విత్తిన విత్తనాల్లో మొలక శాతం తగ్గుతుందన్నారు. దీంతో విత్తనాలు వృథా అయిపోయి సాగు ఖర్చు పెరుగుతుందన్నారు. పత్తి పంటను జూలై 15 వరకు విత్తుకోవచ్చు అని సూచించారు .

సర్టిఫికెట్ల కోసం పడిగాపులు

- బీసీ రుణ లబ్దిదారులకు అందని ధ్రువపత్రాలు
- దరఖాస్తుకు ఈ నెల 20 చివరి రోజు
- గడువు తేదీ పొడిగించాలని కోరుతున్న లబ్దిదారులు
- విద్యార్థులకూ తప్పని తిప్పలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

కుల, నివాస, ఆదాయ ధ్రువపత్రాల కోసం ఇటు విద్యార్థులు, అటు బీసీ రుణాల లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కళాశాలలు ప్రారంభం కావడం, మరోవైపు బీసీలకు రూ.లక్ష అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ఆయా సర్టిఫికెట్లు దరఖాస్తుతో పాటు జత చేయాల్సి ఉండటంతో తహసీల్దార్ కార్యాలయాల వద్ద లబ్దిదారులు పడిగాపులు కాస్తున్నారు. దరఖాస్తు గడువు నేటితో ముగుస్తుండటంతో లబ్దిదారులు మీ సేవలో దరఖాస్తు చేసుకుని, తహసీల్దార్ కార్యాలయాల్లో బారులు తీరుతున్నారు. ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి ఆయా సర్టిఫికెట్ల కోసం పనులు మానుకుని తిరుగుతున్నామని, ఇప్పటికీ ఇవ్వడం లేదని వాపోతున్నారు. ఆర్థిక సహాయం అందరికీ ఇవ్వకుండా మోసగించేందుకే గడువు తక్కువగా ఇచ్చారని వృత్తిదారులు ఆరోపిస్తున్నారు. ధృవపత్రాలు ఇవ్వడంలో ఆలస్యం అవుతున్నందున దరఖాస్తు గడువును పొడిగించాలని కోరుతున్నారు.

సర్వర్ ప్రాబ్లమ్..

అటు తహసీల్దార్ కార్యాలయంలో ఇబ్బంది ఇటు మీ సేవ సర్వర్ సైతం మొరాయించడంతో అర్జీదారులు ఇబ్బంది పడుతున్నారు. ఒక్కో మండలంలో రోజుకు మూడునాలుగు వందల మంది మీ సేవ సెంటర్లు, తహసీల్దార్ ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. రెవెన్యూ సర్వర్ నెమ్మదించడంతో సర్టిఫికెట్లు ఇవ్వలేకపోతున్నారు. దీంతో దరఖాస్తులు గుట్టల్లా పేరుకుపోతున్నాయి. సర్వర్ పనిచేయక మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో బీసీ రుణాల దరఖాస్తుదారులు ఆందోళనకు గురవుతున్నారు. గడువులోపు దరఖాస్తు చేస్తామో లేదోనని ఆందోళన వ్యక్తం చేశారు. మీసేవ కేంద్రాల్లో సర్వర్ సమస్య ఉండటంతో జనం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. కొందరైతే ఉదయం నుంచి రాత్రి వరకూ పడిగాపులు కాస్తున్నారు. నిర్ణీత వ్యవధి దాటినా ఇంకా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని వాపోతున్నారు.

పైరవీలకు ప్రాధాన్యం...

సామాన్యులు వీటిని అందుకునేందుకు ఆపసోపాలు పడుతుంటే పైరవీకారులు తమ ప్రాబల్యం చూపిస్తున్నారు. కొంత



మంది దళారీలు ఒక్క రోజులో కోరిన సర్టిఫికెట్‌ను చేతిలో పెడుతున్నారు. ఒక్కో ధ్రువపత్రానికి రూ.500 నుంచి రూ.1000 వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు సహా కొందరు నాయకులు పంపించిన వాటిని వెంటనే ఆమోదించేస్తున్నారని తెలుస్తోంది. మరోవైపు అదను దొరికింది కదా అని మీ సేవ సెంటర్లలోనూ దరఖాస్తు చార్జీలు, ఆన్‌లైన్ నమోదు చార్జీలు ఇష్టానుసారం వసూలు చేస్తున్నారు. మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయ అధికారులు మధ్య దళారులతో కుమ్మక్కై రాత్రి సమయాల్లో ఇంటి వద్ద దరువు పత్రాలను జారీ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎంతకీ ధ్రువ పత్రాలు జారీ చేయకపోవడంతో సోమవారం మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. వేసవి కాలంలో ధ్రువ పాత్రల కోసం కార్యాలయం వద్ద ఎదురుచూసి కొందరు స్పృహ తప్పి పడిపోయారు.

పత్రాల కోసం 20 రోజులు నుండి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న రమాదేవి (తాళ్లగడ్డ)

ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ కులంలోని వారికి రూ. లక్ష ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించడంతో తాను 20 రోజుల నుంచి ఇన్కమ్, క్యాస్ట్ ధ్రువ పత్రాల కోసం తహసిల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్ల అరిగేలా తిరుగుతున్న. అయినా కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. సర్వర్లు బిజీగా ఉన్నాయని లేని పోనీ సాకులతో ఇబ్బందులు పెడుతున్నారు. ఈనెల 20న చివరి తేదీ గడువుగా ప్రకటించడంతో నాకు ధ్రువపత్రాలు అందుతాయా లేదా అని ఆందోళన పడుతున్నాను.

డబ్బులను తీసుకొని సర్టిఫికెట్లు అందిస్తున్నారు

వెంకటాచారి (దొండవారిగూడెం)



సీఎం కేసీఆర్ ప్రకటించిన బీసీ కులాల వారికి లక్ష రూపాయలు అందిస్తామని చెప్పడంతో తానూ పదిహేను రోజులుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాను. డబ్బులు ఉన్నవారు అధికారులకు డబ్బులు ఇచ్చి సర్టిఫికెట్లు పొందుతున్నారు అని ఆరోపణలు ఉన్నాయి. పేదలమైన మా దగ్గర డబ్బులు లేకపోవడంతో సర్టిఫికెట్ల కోసం రోజుల తరబడి ఎదురు చూస్తున్నాను. గడువు తేదీ ముగుస్తుండడంతో ఏం చేయాలో నాకు పాలుపోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు త్వరగా సర్టిఫికెట్లు అందించాలి. అదేవిధంగా దరఖాస్తు గడువు తేదీని సైతం పొడిగించాలి.

గడువు పెంచండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



రూ.లక్ష ఆర్థిక సాయం దరఖాస్తు గడువును జూన్ నెలాఖరు వరకు పొడిగించాలి. కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్ల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోందని, ఈ సమస్యలను పరిష్కరించాలన్నారు.

యువతతోనే దేశాభివృద్ధి

- రాజీవ్ యూత్ కప్ విజేతలకు బహుమతులు
- డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

యువతతోనే దేశం అభివృద్ధి చెందుతుందని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎస్ ఎల్ ఎన్ ఎస్ కళాశాల మైదానంలో జరిగిన రాజీవ్ యూత్ కప్ 2023 టోర్నమెంట్ ఫైనల్స్ అతి ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ఆయనమాట్లాడుతూ యువతతోనే జాతి దేశాభివృద్ధి జరుగుతుందని క్రీడలతో యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉంటారని తెలిపారు. ఈ టోర్నమెంట్లో 42 జట్లు పాల్గొనగా ప్రథమ బహుమతి బీహెచ్బి హంటర్స్ భువనగిరి, కింగ్స్ 11 భువనగిరి ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి డామినేటర్స్ టీములు గెలుచుకోనగా ఉత్తమ బ్యాట్‌మెన్ రవితేజ ఉత్తమ బౌలర్ కోట వేణు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రవితేజ బహుమతులు అందుకున్నారు. టోర్నమెంట్‌లో ప్రతి జట్టుకు అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో క్రికెట్ బ్యాట్లను అందజేశారు. చల్లగురుగుల రఘుబాబు అధ్యక్షత వహించగా పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ కౌన్సిలర్స్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఈరపాక నరసింహ, ఓ బి సి జిల్లా అధ్యక్షుడు గోదా రాహుల్ గౌడ్, కుక్క దూల సోమయ్య, నక్కల ఆదినారాయణ, అవాయిస్ చిస్తి, మంగ ప్రవీణ్, చిక్కుల వెంకటేశం, సురుపంగ చందు పాల్గొన్నారు.





బస్సుజాతాను పోలీసులు

అడ్డుకోవడం హేయమైన చర్య

- రియల్టర్లకు అండగా పోలీసులు
- రాష్ట్ర నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం
- ప్రజా సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-కోదాడరూరల్

బస్సు జాతాను పోలీసులు అడ్డుకోవడం హేయమైన చర్య అని ప్రజా సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య,ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ అన్నారు. సోమవారం పట్టణంలోని సుందరయ్యభవన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివారం మహబూబాబాద్‌లో తెలంగాణ ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో ఇండ్లు,ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం బస్సు జాతా ప్రారంభమైందన్నారు. ప్రారంభమైన 20 నిమిషాలలోనే మహబూబాబాద్ జిల్లా పోలీసులకు శివమెత్తినట్లు అయ్యింది.పేదలకు ఇండ్లు, స్థలాలు అడుగుతుంటే పోలీసులకు ఎందుకు ఒళ్ళు జలకరిస్తుందని ఎద్దేవా చేశారు.అక్కడ ఉన్న ప్రభుత్వభూమిని ఆక్రమించుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు పోలీసులను పేద ప్రజలపైకి ఉసిగొలిపోతున్నారన్నారు.మూడు రోజుల కింద కలెక్టర్ కార్యాలయం వెనకాల వేసుకున్న గుడిసెలను బుల్డోజర్లను ఉపయోగించి కూల్చేశారన్నారు.అక్కడున్న వందలాదిమంది పోలీసులకు భోజనాలు, ఇతర సౌకర్యాలు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులే ఏర్పాటు చేశారరని విమర్శించారు.ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకున్న ప్రభుత్వభూమిని చుట్టూ ప్రహరీ గోడలు ఏర్పాటు చేసుకున్న పోలీసులు పట్టించుకోకుండా పేదల గుడిసెలను మాత్రం బుల్డోజర్లతో కూల్చారని, మహిళలని చూడకుండా తీవ్రమైన దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ దాడి జరిగిన స్థలాన్ని సందర్శించడం కోసం ఆ దాడిలో గాయపడిన మహిళలను పరామర్శించడం కోసం మా బస్సుయాత్ర అక్కడికి పోయే ప్రయత్నం చేసిందన్నారు.అక్కడికి వెళ్లడానికి వీలులేదని పోలీసులు బస్సుయాత్రను అడ్డుకున్నారన్నారు. మేందిగి పోరాట స్థలానికి నడుచుకుంటూ వెళ్లామన్నారు. బస్సుడ్రైవర్‌పై చేయి చేసుకుని బస్సు డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారన్నారు. అడ్డుకున్న రాష్ట్ర నాయకులను కూడా అరెస్టు చేశారన్నారు. మహిళలు తీవ్ర ప్రతిఘటన చేసిన తర్వాత వాళ్లు వదిలిపెట్టలేదనన్నారు. పోలీసులు చేసిన ఓవర్‌యాక్షన్, దౌర్జన్యం వల్ల కోదాడకు బస్సుయాత్ర రావడానికి రెండు గంటలు ఆలస్యమైందన్నారు. పోలీసులు చేసిన ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 27వ తేదీ వరకు ఈ జాతా సాగుతుందన్నారు. రాష్ట్రంలో 61 భూ పోరాటకేంద్రాలలో గుడిసెలు నిర్మించుకున్న పేదలందర్నీ కూడా సందర్శించి వారందర్నీ ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేసే విధంగా ఈ యాత్ర సాగుతుందన్నారు.ఈ యాత్రను అడ్డుకోవడానికి పోలీసులు, రెవెన్యూ మున్సిపల్ అధికారులు చేసే ప్రయత్నాలు చాలవని, తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ అధికారులను కట్టడి చేస్తుందా లేక రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం కావడాన్ని ఎదుర్కొంటుందా ఆలోచించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నామన్నారు. ఆదివారం రాత్రి మండలపరిధిలోని కాపుగల్లు గ్రామంలో భూపోరాట కేంద్రంఉందన్నారు.ఎప్పుడో పట్టాలు ఇచ్చారు కానీ కేవలం స్థలాన్ని చూపించకపోవడం వల్లనే గుడిసెలు వేసుకోలేకపోయారని తెలిపారు. దాన్ని అవకాశంగా తీసుకొని ప్రభుత్వం స్థలాన్ని వెనక తీసుకొని ఆ పేదల పైన తీవ్రమైన దాడికి పూనుకోవడం దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రాత్రి గుడిసెల్లో బస చేశామని ఒకవైపు సభ జరుగుతూ ఉండగానే మా మధ్యనుండే పాము వచ్చింది అప్పుడు అర్థమైంది పాముల మధ్య తేడా మధ్య గుడిసెలు వేసుకొని ఏ దిక్కులేని వాడు తప్ప జీవించడానికి సిద్ధపడడన్నారు. ఏమాత్రం సోయి ఈ పాలకులకు ఎందుకు లేదని ఎద్దేవా చేశారు.మోతె మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయం ఓ కథలా ఉందన్నారు. 8 ఏండ్లైందన్నారు.ప్రభుత్వం వాగ్దానం చేసి 500060 వేల మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని చెప్పి స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వాగ్దానం చేశారన్నారు.ఇప్పటివరకు కొన్ని మాత్రమే నిర్మించారని అదికూడా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించారని తెలిపారు. కేవలం 36,000 మందికి ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు.మోతే మండలంలో గ్రామసభలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎంపిక చేసిన అర్హులను పక్కనపెట్టి అధికార పార్టీ నాయకులు వారి చెంచాలకు ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయన్నారు.ఇలాంటి సమయంలో కలెక్టర్ జోక్యం చేసుకొని వాస్తవాలు తేల్చాలన్నారు. అర్హులకే డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి టీ.సాగర్, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకట్ రాములు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు, వృత్తి సంఘాల రాష్ట్ర కార్యదర్శి ఆశయ్య, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరి రాములు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, జిల్లా ప్రజాసంఘాల నాయకులు బర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నాగారపు పాండు, మట్టిపల్లి సైదులు, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెలదిపద్మావతి, జుట్టుకొండ బసవయ్య ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూర్



అర్హులైన పేద లందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం గట్టుప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ ఇండ్ల స్థలాలు ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు కేటాయిస్తామని చెప్పి, ఇంతవరకు కేటాయించలేదని విమర్శించారు. అర్హులైన నిరుపేదలందరికీ సొంత ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు ఏ మూలకు సరిపోవని, 5 లక్షల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన నిరుపేదలైన లబ్ధిదారులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇండ్లు నిర్మించుకునే పేదలందరికీ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, పట్టణ ప్రాంతాలలో 10 లక్షల రూపాయలు ఇవ్వాలని తెలిపారు. రైతు వేదికలు, గ్రామీణ క్రీడా స్థలాల పేరుతో భూములను తీసుకోవడం సరికాదన్నారు. ఇండ్ల స్థలాలు పేదలకు కేటాయిస్తామని చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందడంతో పేద ప్రజలకు న్యాయం జరగాలంటే నేడు ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయక తప్పదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేస్తామని చెప్పి, నాలుగు సంవత్సరాలు రుణ మాఫీ చేయకపోవడంతో ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. అర్హులైన నిరుపేదలకుఇండ్ల స్థలాలు, ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షల కేటాయించకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, సీపీఐ(ఎం) గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులుకర్నాటి సుధాకర్, కుకునూరు నగేష్, ఖమ్మం రాములు, అచ్చిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు విన్నవించుకునే ..


ధర్నా చౌక్‌లో మొక్కలు నాటడం దారుణం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ -భువనగిరిరూరల్



ప్రజా సమస్యలు తెలుపుకునే వేదికగా కలెక్టరేట్ వద్ద ఏర్పాటుచేసిన ధర్నా చౌక్ స్థానంలో మొక్కలను నాటడడం దారుణమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సీపీఐ ఎమ్మెల్యే డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కుర్తి సహదేవ్ మాట్లాడుతూ సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రజలు కార్మికులు యువజనులు విద్యార్థులు తమ సమస్యలు విన్నవించుకునే ధర్నా చౌక్ వద్ద తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం పెట్టడం దారుణమన్నారు. ప్రజల హక్కులను చెప్పుకొనే అవకాశమే లేకుండా జిల్లా యంత్రాంగం చేయడం రాజ్యాంగ విలువలను కాలరాయడమే అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అనేక ఉద్యమాలు జరిగిన రాజధానిలోనే ధర్నా చౌక్ ఎత్తివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనుకకు తీసుకున్నా , జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా ధర్నా చౌక్ తీసేయాలని కుట్ర అధికారులు చేయడం సరైన విధానం కాదన్నారు. ఇది ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వానికి తొత్తుగా మారే అవకాశవాదం తప్ప మరొకటి కాదన్నారు. వెంటనే ధర్నా చౌక్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, బట్టుపల్లి అనురాధ, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, బండి జంగమ్మ, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ ప్రజా సంఘాల నాయకులు వనం రాజు, జూకంటి పౌల్, ఆఫీస్ కార్యదర్శి వెంకటేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.



అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
మంగళవారం 20 జూన్ 2023

ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయాలని నిరసన

నవతెలంగాణ-నకిరేకల్



రైతులకు ఇచ్చిన రుణాలను ప్రభుత్వం ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ ప్రసాద్ నాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ సకాలంలో చెయ్యకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మర్రి వెంకటయ్య, వెంకట రంగారెడ్డి జిల్లా నాయకులు యానాల కృష్ణారెడ్డి, ప్రకాశరావు, లక్ష్మీనరసు, అర్థ రవీందర్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

లక్షలోపు పంట రుణాన్ని వడ్డీతో సహా మాఫీ చేయాలి

- తహసీల్దార్ కార్యాలయం ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ



లక్షలోపు పంట రుణాన్ని తక్షణమే వడ్డీతో సహా మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ అనిల్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల ముందు లక్షలోపు రుణమాఫీ చేస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగలేదన్నారు. 95 వేలలోపు పంట రుణాలు మాఫీ అయినట్లు పాలకులు చెబుతున్నప్పటికీ 50 వేలలోపు పంట రుణాలు మాఫీ కాలేదని చెప్పారు. మాఫీ చేసిన మొత్తం వడ్డీలకే సరిపోలేదని పేర్కొన్నారు. వానకాలం సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంలో పెట్టుబడుల కోసం రైతుల ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే లక్షలోపు రుణాలను ఒకేసారి వడ్డీతో సహా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కొత్త రుణాలు ఇచ్చే విధంగా బ్యాంక్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భావాండ్ల పాండు, రైస్ సగం జిల్లా నాయకులు చౌగాని వెంకన్న, మండల కార్యదర్శి కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, డీ.రవి, బీ.నాగేశ్వర్‌నాయక్, కన్నెకంటి రామకృష్ణ, వస్కుల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

దొరల ప్రభుత్వం వద్దు... ప్రజల ప్రభుత్వం ముద్దు

పీపుల్స్ మార్చ్‌లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

నవతెలంగాణ-నకిరేకల్



రాబోయే ఎన్నికల్లో దొరల ప్రభుత్వాన్ని కూల్చి ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్‌ను గెలిపించాలని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సోమవారం నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పందికొక్కుల్లాగా ప్రజల సంపదను బీఆర్ఎస్ పాలకులు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు కోట్ల ప్రజలను తాకట్టు పెట్టి ఐదు లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దీవాల తీయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ధనిక రాష్ట్రం మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకుండా వారిని దగా చేసిందన్నారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో కొలువులు రాక విద్యార్థి నిరుద్యోగులు గడ్డాలు పెంచుకొని రోడ్లమీద తిరుగుతున్నారని మండిపడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇంటికొక కొలువు రాలేదన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అమలు కాలేదని, పేదలకు ఇండ్లు మంజూరు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలు ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 5 లక్షలు, రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని రెండు లక్షల నుంచి 5 లక్షల రూపాయలకు పెంచి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామన్నరు.. ఇళ్ల స్థలాలు లేని పేదలను గుర్తించి వారికి స్థలాలు కొనుగోలు చేసి ప్లాట్లను పంపిణీ చేస్తామన్నారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, రాష్ట్ర నాయకులు దైద రవీందర్, నలగాటి ప్రసన్న రాజ్, వేదాసు శ్రీధర్ ఉన్నారు.

'నేను ఉన్నా.. ఆదుకుంటా'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తిప్పర్తి మండల కేంద్రంలో గత 20 సంవత్సరాల క్రితం రైల్వే స్టేషన్ పక్కన కొంతమందికి 12 ఎకరాల భూమిలో ఇండ్ల పట్టాలు ఇచ్చారు. అక్కడికి పోవడానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వలన ప్రజలు ఎవరు అక్కడ ఇండ్లు కట్టుకోలేకపోయారు. ఈ విషయం నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి పల్లె నిద్రలో భాగంగా తిప్పర్తి గ్రామంలో పర్యటించిన సందర్భంగా ఈ సమస్యను వారి దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న డబల్ బెడ్ రూమ్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇప్పించి ఆదుకుంటామని హామీనిచ్చారు. కాగా సోమవారం ఎస్సీ కాలనీకి చెందిన దళిత కుటుంబాలు తమకు డబల్ బెడ్‌రూమ్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలోనే ఇంటి స్థలాల పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యేకు విన్నవించగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి డబల్ బెడ్ రూమ్ పక్కన ఉన్న ఖాళీ స్థలం సర్వే చేసి అందులోనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మౌఖికంగా ఆదేశాలు ఇచ్చారు.

విద్యా వ్యాపార రంగమా.?సేవా రంగమా.?

- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్య వ్యాపార రంగమా...సేవా రంగమా అని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్ ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న నారాయణ పాఠశాల ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యజమాన్యం పుస్తకాలు విక్రయిస్తున్న సందర్భంలో వాటిని అడ్డుపడి పాఠశాల ముందు ధర్నా చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్టికల్ 59 విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత నిర్బంధ విద్య కల్పించాలని నిబంధనలు పెట్టిన ప్రయివేట్ పాఠశాలలు పట్టించుకోవడం లేదన్నారు. నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నా నారాయణ కళాశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవలన్నారు. ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలన్నారు. సేవారంగం తో పాఠశాల నడుపుతామని పర్మిషన్ తీసుకొని విద్యారంగాన్ని వ్యాపారం చేస్తూ పుస్తకాలు, యూనిఫామ్, స్కూల్ ఫీజుల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై విద్యాధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి విద్యాధికారులపై చర్యలు తీసుకొని పేద విద్యార్థులకు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు తల్లిదండ్రులను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి జగన్ నాయక్, దామరచర్ల వేములపల్లి మండల కార్యదర్శి వీరన్న, సంపత్, నాయకులు నుమాన్, మధు, అఖిల్, కిరణ్, కిషోర్, మహేష్ ,కొటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-దామరచర్ల

మధ్యాహ్న భోజనం కార్మికులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘ నాయకులు దామరచర్ల ఎంపీడీవో జానయ్యకి సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు ఖరిమున్నిసా, సీఐటీయూ మండల కన్వీనర్ దయానంద్, ఖాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని హనుమాన్‌పేట ప్రాథమిక పాఠశాలలో సోమవారం కౌన్సిలర్ రమాదేవిశ్యామ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంప్యూటర్‌లు, పాఠ్య పుస్తకములు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రమాదేవి శ్యామ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉచిత ఇంగ్లీష్ విద్యాతో పాటు ఉచిత యూనిఫామ్, భోజనం ఉంటూంది కావున అందరూ ఈ అవకాశం ను వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, సీనియర్ ఉపాధ్యాయురాల్లు పద్మ,, స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-మర్రిగూడ



ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలను గుర్తించి ఇంటి నిర్మాణం కోసం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల సహాయ కార్యదర్శి నీలకంతం రాములు, మండల కమిటీ సభ్యులు యాదయ్య, బొల్లోజు ఆదాచారి, నీలకంఠ యాదయ్య, మేకల రామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని డీఎంకు వినతి

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని దామెర భీమనపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే అధికారులు చొరవ తీసుకొని బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఎంపీటీసీ సిలువేరు విష్ణు సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని బస్ డిపో కార్యాలయంలో డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పలుమార్లు వినతిపత్రం అందజేసిన కూడా ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు పాఠశాలకు రాలేక విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట యువజన నాయకులు కాస రమేష్, రవిగౌడ్, శేఖర్‌గౌడ్, శ్రీకాంత్, సాయి తదితరులు ఉన్నారు.

హరితహారం.. ప్రకృతి తొడిగిన మణిహారం

- రెండు నెలల్లో ఉదయ సముద్రం ప్రారంభిస్తాం
- జడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రాణవాయునందించే వనాన్ని పెంచేందుకు రాష్ట్రం ముఖ్యమంత్రి హరితహారం కార్యక్రమం ప్రవేశపెట్టి ప్రకృతికి మణిహారం తొడిగించారని, జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నియోజకవర్గ స్థాయి తెలంగాణ హరిత దినోత్సవ మొక్కలు నాటి కార్యక్రమాన్ని నార్కట్‌పల్లి పట్టణంలో ప్రారంభించారు. అనంతరం శబరి గార్డెన్స్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి తెలంగాణ హరిత దినోత్సవ వేడుకల్లో వారు మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంతో వాతావరణంలో భారీగా మార్పులు వచ్చాయని పేర్కొన్నారు.



వనం పెరిగితేనే మానవ మనుగడ సాఫీగా సాగుతుందని చెప్పారు. రానున్న రెండు నెలల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా ఉదయ సముద్రం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసి 60 వేల ఎకరాలకు సాగు తాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శివాల రాంబాబు, జిల్లా గ్రంథాల య చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీడీవో గుండెగోని యాదగిరిగౌడ్, డిప్యూటీ తాసిల్దార్ మురళీమోహన్, వివిధ హెూదాల్లో ఉన్న నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

పచ్చదనం పరుచుకున్న తెలంగాణ
గ్రీన్ బడ్జెట్ పెట్టి చట్టం చేసింది కేసీఆరే
ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ కలెక్టరేట్ : దశాబ్దాల పాటు నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం నేడు పచ్చదనం పర్చుకొందని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 7వ వార్డులో పట్టణ ప్రకృతి వనంలో మున్సిపల్ చైర్మెన్ ఎం.సైదిరెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తాతో కలిసి మొక్కలు నాటారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పురపాలక సంఘం, అటవీశాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన తెలంగాణ హరితోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నల్లగొండలో ఎండ వేడి, కొండలు మాత్రమే ఉంటాయి. చెట్లు లేవు అని గతంలో అన్నారు. 2014 తర్వాత కేసీఆర్ ఆదేశాలతో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా హరితహారం నిర్వహించి పచ్చదనం పెంచామని తెలిపారు. మున్సిపాలిటీ వారు చెట్లు పెట్టడమే కాదు అది బ్రతికి ఎదిగే వరకు సంరక్షించే బాధ్యత వారిదేనన్నారు. రాంనగర్ పార్కు, రాజీవ్ పార్కు, చర్లపల్లిలో 13.5 ఎకరాల భూమిలో కేసీఆర్ అర్బన్ పార్కును త్వరలో ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. 1200 కోట్లతో నల్లగొండలో వివిధ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నట్లు ఆయన వివరించారు.

స్థానిక సంస్థల అదనప కలెక్టర్ ఖుష్బు గుప్తా మాట్లాడుతూ..ఇప్పటికే 7.2 లక్షల మొక్కలు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. పట్టణంలో మొత్తం 34 పట్టణ ప్రకృతి వనాలు, రెండు బృహత్ పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మండడి సైదిరెడ్డి మాట్లాడుతూ..నల్లగొండ పట్టణంలో మొత్తం మూడు లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. ఎప్పటి వద్ద 50 వేల మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ పట్టణం అభివృద్ధి లో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం, అటవీ శాఖ తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి, అటవీ శాఖ అధికారి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు భవాని గణేష్, అభిమన్య శ్రీనివాస్, పూజిత శ్రీనివాస్, మున్సిపాలిటీ, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి
హరితహారం దినోత్సవంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. హరితహారం దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని తక్కెలపాడు గ్రామపంచాయతీలో 400 ఖర్జూర మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పచ్చగా ఉండాలని, కాలుష్యాన్ని నివారించి స్వచ్ఛమైన గాలి అందేలా తెలంగాణ ప్రభుత్వం కృషి



చేస్తుందన్నారు. అందులో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు నుండి నేటి వరకు ప్రతి వాన కాలంలో హరితహారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, గ్రామ సర్పంచ్ చౌగాని భిక్షం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, ఎక్సైజ్ సీఐ నజీర్ భాష, ఎస్సైలు డీ. రామకృష్ణ, వై.లావణ్య సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యమే పచ్చని హరితోత్సవం
ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : ప్రజల భాగస్వామ్యం తోనే పచ్చని హరితోత్సవం



విజయవంతం అయిందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా నిర్వహించే తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, స్థానిక సర్పంచ్ వాడిత్య డిష్ల, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్, వాడిత్య బాలు, బొడ్డుపల్లి కృష్ణ, ఎంపీడీఓ శర్మ, ఏపీఓ రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

భావి తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలి : ఎమ్మెల్యే భగత్
దేశంలో ఎక్కడలేని విధంగా ప్రకృతి వనాలు : కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నాగార్జునసాగర్ : భావి తరాలవారికి స్వచ్ఛమైన ప్రకృతిని



అందించాలనే ఏకైక లక్ష్యంతో సీఎం కేసీఆర్ హరితహారం నిర్వమిస్తున్నారని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ హరితోత్సవంలో భాగంగా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ నెహ్రూ పార్కులో ఎమ్మెల్యే భగత్ కుమార్, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం నందికొండ మున్సిపాలిటీలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ హరితోత్సవంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం మొక్కలు నాటడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ..దేశంలో ఎక్కడలేని విధంగా పల్లె ప్రకృతి వనాలు, పట్టణ ప్రకృతి వనాలను, బృహత్ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. హరిత తెలంగాణలో భాగంగా అటవీ సంపదను పెంపొందిం చేందుకు పల్లె ప్రకృతి వనాలు దోహదపడతాయన్నారు. ప్రతి మున్సిపాలిటీలో మొక్కలను నాటి ప్రశాంతవంతమైన వాతావరణంలో జీవించాలన్నారు.ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్మెన్ కర్ణ అనూష శరత్ రెడ్డి, నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, హాలియా చైర్మన్ జువాజీ వెంకటేశ్వర్లు, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య,పెద్దవూర మండల పార్టీ అధ్యక్షులు రవి నాయక్, బిఆరెస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మందా రఘువీర్ బిన్నీ, స్పెషల్ ఆఫీసర్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాగార్జునసాగర్ ప్రధాన కార్యదర్శి భూష రాజుల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం : ఎమ్మెల్యే కూసుకుంట్ల

చండూర్ : దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణత దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో పాల్గొని చండూర్ పట్టణ కేంద్రంలోని 6వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్నతో కలిసి పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. అంతకుముందు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఫారెస్ట్ అధికారి సీఐ, సింగల్ విండో చైర్మెన్ కోడి సుష్మ వెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న, కో ఆప్షన్



సభ్యులు ఎండీ.ముజ్జు వహీద్, మండల పార్టీ అధ్యక్షులు, బొమ్మరబోయిన వెంకన్న, మాజీ అధ్యక్షులు పెద్దబోయిన వెంకన్న, అంగడిపేట మాజీ సర్పంచ్ నలగంటి మల్లేష్, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ శాతాన్ని పెంచడానికి హరితహారం

చందంపేట : అటవీ శాతాన్ని పెంచాలన్న సదుద్దేశంతో సీఎం కేసీఆర్ 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దేవరకొండ



శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం చందంపేట మండలం చిత్రయాల పాలపడే ప్రాంతంలో తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా నిర్వహించే తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ గోపిరాం, డీఆర్ఓ సలేశ్వర్, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, వైస్ ఎంపీపీ అరేకంటి ముత్యాలమ్మ రాములు, రమావత్ మోహన్‌కృష్ణ, కేతవత్ శంకర్, బొడ్డికురా మహలక్ష్మయ్య, వాడిత్య బాలు, వంకునవత్ బిక్కునాయక్, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : తెలంగాణ హరితోత్సవంలో భాగంగా పెద్దవూర మండలం సమ్మక్క సారక్క వ్యూ పాయింట్, ఫారెస్ట్ వ్యూ పాయింట్ వద్ద సోమవారం ఎమ్మెల్యే నోముల భగత్, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నె బ్రహ్మానందరెడ్డి, యూత్ అధ్యక్షులు మెండే సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజేష్ నాయక్, సురభి రాంబాబు, ఆర్గనైజర్ సెక్రెటరీ శ్రీకర్, ఎంఆర్ఓ సైదులు గౌడ్, ఎంపీడీఓ విజయ కుమారి, ఎప్డీఓ సర్వేశ్వర్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పసుమిత్రలకు కనీస వేతనం నిర్ణయించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి

నవతెలంగాణ-నల్లగొండ



ప్రభుత్వం డ్వాక్రా సంఘాలలో చురుకైన మహిళలను గుర్తించి ట్రైనింగ్ ఇప్పించి పశు వైద్యశాఖలో గ్రామీణ ప్రాంతాలలో పశువులకు గొర్రెలకు మేకలకు గేదెలకు మూగ జీవరాశులకు అనేక రకాల వైద్య సేవలు చేస్తున్న పశు మిత్రలందరికీ కనీస వేతనం నిర్ణయించాలని, లేదా ఆశా వర్కర్స్ మాదిరిగా పారితోషకాలు అమలు చేయాలని తెలంగాణ పసుమిత్ర వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ పసుమిత్ర వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా విస్తృత సమావేశం పీ. మనిషా అధ్యక్షతన సోమవారం స్థానిక డీకే భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో గేదెల, గొర్రెల, మేకల, కోళ్లకు, కుక్కల తదితర జంతువులకు కృత్రిమ గర్భధారణ, వ్యాక్సిన్, టీకాలు వేయడం, శాస్త్ర చికిత్సలు, గాలికుంట వ్యాధి, నీలి నాలిక వ్యాధి, పోచమ్మ వ్యాధి దొబ్బి వ్యాధి తదితర జబ్బులకు మందులు వేస్తూ రైతులకు చేదోడు వాదోడిగా ఉంటున్న పసుమిత్రలకు ఎలాంటి వేతనం లేకపోవడం అన్యాయమన్నారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పశు వైద్యశాల అందుబాటులో లేని ప్రాంతాలలో ఎనిమిది సంవత్సరాల క్రితం ట్రైనింగ్ ఇచ్చి వీరిని నియమించారు. పసుమిత్రలలో మెజారిటీగా అణగారిన వర్గాల మహిళలేనని వీరికి వేతనాలు లేకుండా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని విమర్శించారు. పశువులకు అనారోగ్య సమస్యలు గురైనప్పుడు రాత్రనకా పగలనకా కష్టపడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వీరికి కనీస వేతనం నిర్ణయించాలని అప్పటివరకు ఆశా వర్కర్స్ మాదిరిగా పారితోషకాలు ఇవ్వాలని, గుర్తింపు కార్డు, యూనిఫాం, ప్రమాద బీమా, పిఎఫ్ ఈఎస్ఐ, టిఏ డిఏ లు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ సమస్యల సాధన కోసం ఈనెల 25 నుండి 26 వరకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు, 26న కలెక్టరేట్ ముందు సామూహిక నిరాహారదీక్షలు చేపడుతున్నామని తెలిపారు. అప్పటికి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ పసుమిత్రల యూనియన్ జిల్లా ప్రధాన, కార్యదర్శిగా అండెం సునీత, జిల్లా నాయకులు కొండా శ్రీదేవి, జె.రాధిక, ఎస్‌కె. అస్మ, మాధవి, మంజుల, సిహెచ్.దుర్గభవాని, వై.సరిత, ఎన్.సంధ్య, విజయ, దుర్గ, ఎస్.సుమలత, కవిత, మాధవి, కవిత, వాణి, మమత, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసులు అందజేత

నవతెలంగాణ-దామరచర్ల

సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో దామరచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండలం కన్వీనర్ బైరం దయానంద్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాడపల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుండా దశాబ్ది ఉత్సవాలు ఏంటి ?

- పాఠశాలలు ప్రారంభమైన అందని పుస్తకాలు
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంబంపాటి శంకర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్రంలో నెలకొని ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా దశాబ్ది ఉత్సవాలు చేయడం ఏంటని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ విద్యార్థులకు ఇంతవరకు కూడా పాఠ్యపుస్తకాలు అందనటువంటి పరిస్థితి నెలకొందన్నారు. సోమవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికుల లేక సమస్యలతో స్వాగతం పలుకుతున్న పాఠశాలలలో విద్యార్థులే తమ తరగతి గదులను పరిశుభ్రం చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయ, ఎంఈఓ, డీఈవో పోస్టులు ఖాళీగా ఉన్నాయని తక్షణమే ఆ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మరోపక్క ప్రవేట్, కార్పొరేట్ పాఠశాలలో బుక్స్, యూనిఫామ్స్, టై, బెల్ట్‌లు విక్రయిస్తూ తమ ఇష్టారాజ్యంగా వ్యాపార సామ్రాజ్యాన్ని కొనసాగిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రభుత్వము జీవో నెంబర్ 01 ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ చట్టం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, రఘువరన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



పచ్చనిచెట్లు.. ప్రగతికి మెట్లు

• అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

భవిష్యత్‌తరాలకు మంచి వాతావరణం అందించాల్సిన బాధ్యత మనపై ఉందని అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ అన్నారు.సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల లో భాగంగా హరితోత్సవం కార్యక్రమంలో ఆర్డీఓ రాజేంద్రకుమార్‌తో కలిసి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి వరం తెలంగాణ హరిత హారమని , మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలితో పాటు వాతావరణ కాలుష్యం నివారించడంలో ఎంతో దోహదపడతాయన్నారు.కార్యాలయ ఆవరణలో దాదాపు 300 వందల మొక్కలు నాటామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీదేవి, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మసీదుకు సహకారం అందిసా: ఎమ్మెల్యే

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్ళ మసీదుకు నిధుల మంజూరుకు సహకరిస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.సోమవారం మసీదు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయలకు అభివృద్ధి కార్య క్రమాలు చేయడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల అభివృద్ధి



కట్టుబడి ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో కోలాహలం లక్ష్మీనర్సింహారాజు,షేక్ సైదులు,షేక్ పిట్టసైదులు,హసనమ్మ సైదులు,షేక్‌మదార్, సైదా,హుస్సేన్, మైబు ,సుభాని పాల్గొన్నారు.



డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమలో హరితహారం

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని భవానిపురం డక్కన్ సిమెంట్స్ పరిశ్రమ యాజమాన్యం హరితహార కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించింది.సూర్యాపేట జిల్లా పరిశ్రమల శాఖ ఆదేశాలకు అనుగుణంగా తమ వంతు బాధ్యతగా, సమీప రావిపహాడ్ గ్రామ రోడ్డుకు ఇరువైపులా 250 మొక్కలను నాటారు.ఈ సందర్భంగా పరిశ్రమ చీఫ్ జనరల్ మేనేజర్ యస్.నాగమల్లేశ్వరరావు మాట్లాడారు. పర్యావరణ కాలుష్యంతో భూమి యొక్క వాతావరణ సమతుల్యతలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే మొక్కలపెంపకం ఒక్కటే సరైన మార్గమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన పరిశ్రమ అధికారులు పీఎస్.రావు, ఎండి.మస్తాన్, నర్సింహారెడ్డి, ఎస్ఎస్. ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, తిరుపతిరావు,వర్క్‌మెన్, కార్మికులు మొక్కలను నాటారు.



లాభసాటి పంటలపై రైతులు దృష్టి సారించాలి

• జిల్లా ఉద్యానవన అధికారి శ్రీధర్‌గౌడ్

నవతెలంగాణ-నాగారం

నీటి వసతి గల రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక లాభాలు గడించాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి బెల్లంకొండ శ్రీధర్‌గౌడ్ అన్నారు.సోమవారం మండలపరిధిలోని గోపాలపురంలో హరితోత్సవంలో భాగంగా పులుగురి రాజేశ్వరి బలరాంరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌ఫామ్ మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నీటివసతి ఉన్న రైతులు, ఒక ఎకరం వరి సాగు చేసుకునే నీటితో రెండున్నర ఎకరాల వరకు బిందు సేద్యంతో ఆయిల్‌ఫామ్ సాగు చేసుకోవచ్చున్నారు.ఆయిల్ ఫామ్‌ను ఒకసారి నాటుకుంటే 30 ఏండ్ల వరకు దిగుబడినిస్తుందని నాటిన నాలుగో ఏడాది తర్వాత పంటకోత మొదలై ప్రతినెలా పంట దిగుబడి వస్తుందన్నారు.ఒక ఎకరంలో సగటున ఎనిమిది నుంచి పది టన్నుల దిగుబడి వస్తుందన్నారు.మూడేండ్ల వరకు వివిధ రకాల అంతరపంటలు సాగు చేసుకోవాలని,నాల్గో ఏడాది నుండి పంట మొదలవుతుందని చెప్పారు. ప్రభుత్వం నుండి రాయితీ కింద మొక్కలను, బిందు సేద్య పరికరాలు అందిస్తామన్నారు.ఆసక్తి కలిగిన రైతులు పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్ పామ్ కంపెనీ వారిని కలిసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ జిల్లా అధికారి ఎస్.వీరకుమార్ , ప్రాంతీయ ఉద్యాన అధికారులు కన్నజగన్,వి.స్రవంతి,పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ తెలంగాణ డివిజన్ మేనేజర్ బి.యాదగిరి,జిల్లా మేనేజర్ జె.హరీష్, ఫీల్డ్ అధికారులు వి.శశికుమార్, రంగు ముత్యంరాజు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు పి.సైదులు,అఖిల్,నరేష్ రైతులు పి.జలంధర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి,సోమయ్య ,బలరాంరెడ్డి పాల్గొన్నారు.



రుణమాఫీ అమలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

రాష్ట్ర రైతాంగానికి 2018 లో ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు హామీ ఇచ్చిన లక్ష రూపాయల లోపు రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి, కౌలుదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం డిమాండ్ చేశారు.సోమవారం తహసీల్దార్ ర్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన రుణమాఫీ అమలు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు.నాలుగున్నరేండ్లు గడుస్తున్నా నేటి వరకు రుణమాఫీకి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కాలంలో రుణమాఫీ కాక కొత్తరుణాలివ్వక అప్పులు చేసి రైతులు ఆర్థికంగా చితికిపోయారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రూ.13500 కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉందని, వెంటనే మొత్తం మాఫీ చేసి కొత్తరుణాలిప్పించాలని కోరారు.సాగర్ ఆయకట్టులో 15రోజుల్లో నార్లు పోసుకొని వ్యవసాయానికి సిద్ధం కాబోతున్నందున ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం పట్టణ, మండల కార్యదర్శులు రేపాకుల మురళీకృష్ణ,పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్, రైతుసంఘం నాయకులు రేపాకుల వెంకన్న, పశ్య సత్యనారాయణరెడ్డి, శీలం వెంకన్న, గణపవరపు శ్రీను,దుగ్గిసాయి, వంగ వెంకట్, శ్రీనివాసరావు, గురవయ్య చందు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణానికి వరం.. తెలంగాణ హరితహారం

• దేశంలో అత్యధిక గ్రీన్ రివల్యూషన్ సాధించిన రాష్ట్రం తెలంగాణ

• రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



70 ఏండ్ల పరాయిపాలన లో ధ్వంసమైన పర్యావరణానికి తెలంగాణ హరితహారం గొప్ప వరమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.సోమవారం స్థానిక గాంధీనగర్‌లో హరితహారం తొమ్మిదో విడత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.2014కు ముందు అటవీశాఖకే పరిమితమైన మొక్కలు నాటే కార్యక్రమాన్ని పట్టించుకునే నాథుడే లేడన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణా ఉద్యమం నడిపించిన తీరుగానే, హరిత ఉద్యమం నిర్వహించి,తాను నమ్మిన ప్రకృతి పునరుజ్జీవనాన్ని తెలంగాణ సమాజంలోని ప్రతి ఒక్కరి మదికి ఎక్కేలా చేయడంలో ఆయన పాత్ర కీలకం అన్నారు.దశాబ్దాల పాటు నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం నేడు పచ్చని పంటలతో, మైదానప్రాంతం నిండుగా దట్టమైన చెట్లతో చూడముచ్చటగాఉందన్నారు.ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తెలంగాణకు హరితహారం కార్యక్రమం వల్లే సాధ్యమైందన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం అంటే ప్రజల బతుకుచిత్రాన్ని మార్చడమే కాదన్నారు.ధ్వంసమైన అడవులను పునరుద్ధరించడం, సకల జీవరాశులను సంరక్షించడం అని యావత్ దేశానికి సగర్వంగా చాటిచెప్పిన దార్శనిక ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు.అతి తక్కువ కాలంలో దేశంలో అత్యధిక గ్రీన్ రివల్యూషన్ సాధించిన రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. తొమ్మిదేండ్లలో జిల్లాలో 7 కోట్ల50 లక్షలు మొక్కలు నాటగా, రాష్ట్రవ్యాప్తంగా నాటిన 273.33 కోట్ల మొక్కలు చెట్లుగా మారి ఆక్సిజన్‌తో పాటు ఆహ్లాదాన్ని పంచుతున్నాయన్నారు.9 విడతలో భాగంగా ఈ ఒక్క రోజే 2 లక్షల మొక్కలు నాటుతుండగా, వర్షాలు పడిన అనంతరం హరితహారం కార్యక్రమాన్ని వేగవంతం చేస్తామన్నారు. ఆధునిక సమాజంలో మానవుడి మనుగడ, ఆయు ప్రమాణాలు తగ్గడానికి ప్రధాన కారణం పర్యావరణ కాలుష్యమేనన్నారు.రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అనారోగ్యాలకు చెట్ల ను పెంచడం ద్వారానే అడ్డుకట్ట వేయవచ్చన్నారు.హరిత హారం కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.హరిత తెలంగాణసాధనలో 9 ఏండ్ల కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యమే పచ్చని విజయానికి సాక్షి అన్నారు.భవిష్యత్‌తరాలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదని మంచి వాతావరణమని పేర్కొన్నారు. ఆకుపచ్చ తెలంగాణ కోసం జరుగుతున్న ఉద్యమంలో స్కూల్ పిల్లల నుండి వయో వృద్ధుల వరకు ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్, కలెక్టర్ వెంకట్రావు,మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, కౌన్సిలర్ వట్టెరేణుక, నాయకులు చాంద్‌పాషా,రఫీ తదితరులు పాల్గొన్నారు.

వృత్తికులాలకు ఆర్థికసహాయ పథకం దరఖాస్తు గడువు పెంచాలి

• రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదరిపైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-కోదాడరూరల్



వృత్తికులాలకు ఆర్థికసాయం అందించే పథకం దరఖాస్తు గడువును పెంచాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు.సోమవారం ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీసీ కులాలవారికి వృత్తుల ఆధునీకరణ, పనిముట్లు, ముడిసరుకుల కొనుగోలు కోసం రూ.లక్ష ఆర్థికసాయం అందించే పథకానికి ఈనెల 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని జీఓ నెంబర్ 5ను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.రాష్ట్రంలో వృత్తికులాలకు చెందిన లక్షలాదిమంది ఈ పథకానికి అర్హులని, వీరంతా దరఖాస్తు సమయంలో కులం, ఆదాయం, నివాసధృవపత్రం, ఆధార్, రేషన్‌కార్డులు జతపర్చాల్సి ఉందన్నారు.అయితే ఆదాయ పత్రాలకోసం దరఖాస్తు చేసుకుని పేదలు మండలకేంద్రాలలో రోజుల తరబడి పడిగాపులు పడుతున్న పరిస్థితి కనపడుతుందన్నారు.మీ సేవా కేంద్రాల్లో జనం క్యూ కడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సర్టిఫికెట్స్ జారీ చేయడంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వీటితో పాటు వెబ్‌సైట్ ఓపెన్ కావడానికి సమయం పడుతున్నదని, కొన్ని సందర్భాలలో సర్వర్‌డౌన్ అవుతుండడం వంటి సాంకేతిక సమస్యలు ఎదురౌతున్నాయన్నారు.అలాగే అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం ఇవ్వకపోవడం సమస్యగా ఉందన్నారు.వృత్తిదారులు అనేకమంది నిరక్ష్యరాస్యులు, అత్యంత వెనకబడినవారు. దరఖాస్తు చేసుకోవడానికి సమయం చాలా తక్కువ ఉండడం, ధృవపత్రాలకోసం దరఖాస్తు చేసుకున్నా అవి సకాలంలో రాకపోవడంతో తాము ఆర్థికసాయం పొందలేమనే తీవ్ర ఆందోళనతో ఉన్నారన్నారు.ఆన్‌లైన్ దరఖాస్తు గడువును జులై 10 వరకు పొడిగించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వెలది పద్మ, కోటగోపి, మట్టిపల్లి సైదులు పాల్గొన్నారు.

ఎమ్మెలే అనర్హులకు'డబుల్'ఇండ్లు మంజూరు చేయడం తగదు



నవతెలంగాణ-మోతె

మండలంలోని అప్పన్నగూడెం, విబలాపురం గ్రామాలకు చెందిన అనర్హులైన 80కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మంజూరు చేయడం తగదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు విమర్శించారు.సోమవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లేతో మాట్లాడారు.మోతే మండలం రావిపహాడ్,అప్పన్నగూడెం, విబలాపురం, నాగయ్యగూడెం గ్రామాల పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో అనర్హులైన వారికి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ 23 రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తున్నా ఎమ్మెల్యే విస్మరించడం తగదన్నారు.కానీ ఎమ్మెల్యే తహసీల్దార్‌కు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలని ఆదేశించడం ఏంటని ప్రశ్నించారు.అప్పన్నగూడెం గ్రామంలో ఎంపీటీసీ భర్త మధు సూచన మేరకు, అలాగే విభలాపురం గ్రామంలో స్థానిక నాయకుల సూచన మేరకు ఎమ్మెల్యే లబ్దిదారులను ఎంపిక చేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవినీతి పై చర్చకు బీఆర్ఎస్ నాయకులు సిద్ధమా అని ప్రశ్నించారు. అధికారం ఉందని ఇష్టం వచ్చినట్టుగా చేయడం కరెక్ట్ కాదని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ నాయకులు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య,కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, ఎడమ పద్మ,చర్లపల్లి మల్లయ్య,వెలుగుమధు, కుంచం గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

తగ్గిపోతున్న సాగర్ నీటినిల్వలు

• ఆందోళనలో ఆయకట్టు రైతాంగం

• కుడి, ఎడమ కాలువలపై ఉన్న 23 లక్షల ఎకరాలపై ప్రభావం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



జూన్ నెల 19వ తేదీ వచ్చినప్పటికీ ఎండలు తగ్గకపోవడం వరుణ దేవుడు కరుణించకపోవడంతో వర్షాల జాడ కానరాకపోవడంతో సాగర్ నీటిపై ఆధారపడి వ్యవసాయం సాగు చేస్తున్న రైతుల్లో ఆందోళన మొదలైంది సాధారణంగా ప్రతి సంవత్సరం జూన్ 20వ తేదీ వరకు రైతులు వ్యవసాయ పనులు మొదలుపెట్టి నారుమల్లకు దుక్కులు సిద్ధం చేసుకుని నార్లు పోసుకునేవారు.జూలై నెలలో సాగనీరు విడుదల కాగానే నాట్లు ప్రారంభమయ్యేవి ప్రస్తుతం వాతావరణ పరిస్థితి గతం కంటే భిన్నంగా మారడంతో రాష్ట్రానికి జీవనాధారం లైన కృష్ణ గోదావరి నదులపై ఉన్న ప్రాజెక్టులలో సాగునీటి మట్టం పూర్తిస్థాయిలో తగ్గిపోతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.దీంతో ఆయకట్టు రైతుల్లో ఆందోళన మొదలైంది.నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 312.5 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటిమట్టం 150 టీఎంసీలు మాత్రమే నీటి నిల్వ ఉన్నాయి.గతేడాది ఇదే సమయానికి 180 టీఎంసీలు నీరు నిల్వ ఉంది.గతేడాది జూన్ మాసానికి ప్రస్తుతం జూన్ మాసానికి 28 టీఎంసీలు నీరు తక్కువగా ఉంది.ప్రస్తుతం కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో వర్షాలు వస్తే తప్ప నీరు విడుదలయ్యే అవకాశం కన్పించడం లేదు.అదేవిధంగా సాగర్ జలాశయానికి ఎగువ ఉన్న శ్రీశైలం జలాశయంలో పూర్తిస్థాయి నీటిమట్టం 215. 8 టీఎంసీలు కాగా ప్రస్తుతం 34. 10 నేరు మాత్రమే నిల్వ ఉంది.గతేడాది ఇదే నెలలో 38 టీఎంసీల నీరు ఉంది శ్రీశైలం జలాశయంలో నీరు కూడా పూర్తిస్థాయిలో తగ్గిపోయింది.ఎగువ నుండి నీరు వచ్చే పరిస్థితులు కూడా కనిపించడం లేదు పాలకులు నీటిపారుదల శాఖ అధికారులు ముందుచూపు లేకపోవడం వల్ల ఇష్టానుసారంగా నీటిని విడుదల చేయటం వల్ల కూడా జలాశయాల్లో నీటిమట్టం తగ్గడానికి ఒక కారణంగా కనిపిస్తుంది.దీంతో ప్రస్తుత పరిస్థితులు అగమ్యగోచరంగా మారుతున్నాయి.జూన్, జూలై, ఆగస్టు నెలలో కురిసే వర్షాలపై జలాశయాల నీటి నిలువలు ఆధారపడి ఉంటాయి.వరుణదేవుడు కరుణిస్తేనే జలాశయాల నీటిమట్టం పెరిగే అవకాశం ఉంది.ఎండల ప్రభావం రోజురోజుకు తీవ్రంగా పెరగడంతో జలాశయాల్లో ఉన్న నీరు కూడా ఆవిరిరూపంలో పోయి నీటిమట్టం తగ్గుతుంది.రుతుపవనాలు రోజురోజుకు వెనక్కు పోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.ఎండల కారణంగా భూగర్భజలాలు కూడా తగ్గిపోతున్నాయి.సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో రైతులు వరుణ దేవుడి కటాక్షం కోసం ఎదురుచూస్తున్నారు.సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో పదిలక్షల 37వేలా 387 ఎకరాలు కుడికాలువ పరిధిలో ఆయకట్టు 11 లక్షలా 74 వేలా 798 ఎకరాలు సాగర్ నీటి విడుదల ద్వారానే ఈ ఆయకట్టు సాగు కావాల్సి ఉంది.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు లక్షలా 70 వేల ఎకరాల ఆయకట్టు ఉంది .అదేవిధంగా హైదరాబాదు తాగునీటి అవసరాల కోసం 480 గ్యాలన్ల నీటిని ఫేస్ త్రీ ద్వారా హైదరాబాదుకు తాగునీటి కోసం విడుదల చేస్తున్నారు.నాన్ ఆయకట్టు పరిధిలో కూడా నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో మెట్ట పంటలు సాగు కావడం లేదు. రుతుపవనాలు రాక మరి ఆలస్యమైనట్టయితే పంటల దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం ఉంది.పత్తి, మిర్చి, కంది, వేరుశెనగ,పెసర వంటి పంటలు కూడా ఆలస్యమయ్యే అవకాశం ఉంది.

బీసీ కార్పొరేషన్ లోన్ల గడువు పెంచాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

బీసీ కార్పొరేషన్ లోన్ల గడువు పెంచాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.బీసీ కులాలకు సంబంధించిన వందలాదిమంది మీసేవ, తహసీల్దార్ ఆఫీసు చుట్టూ కులం,ఆదాయం సర్టిఫికెట్ కోసం తిరుగుతుంటే ఐదు నుంచి పది రోజుల సమయం పడు తుందన్నారు.దాని వలన ఎక్కడ మాకు లోను రాకుండా పోతుందని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో సర్వర్ బిజీ వలన చాలా సమయం పడుతుందని తెలిపారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బీసీ కార్పొరేషన్ లోన్‌కు గడువు పెంచాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మాజీ వైస్ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, కృష్ణయ్య, వెంకన్న, ప్రసాద్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మంత్రి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రానికి జూన్ 24వ తేదీన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ తిరుమలగిరి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు.అనంతరం జరగబోయే తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి బహిరంగ సభ స్థల ప్రాంగణాన్ని సోమ వారం మంత్రి జగదీప్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్, జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ రజాక్ తదితరులు పరిశీలించారు.





26న ధర్నాను జయప్రదం చేయండి

•సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని రాయపాడు,అప్పన్నగూడెం, ఇవాళపురం, నాగయ్యగూడెం గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను అర్హులైన పేదలకు ఇవ్వాలని పిలుపునిస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని పేదల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మండలపరిధిలోని అప్పన్నగూడెం గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అక్రమంగా అక్రమించుకొని ఉన్నవారిని వెంటనే ఖాళీ చేయించి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నిరాహారదీక్ష చేపట్టారు.దీక్షకు నాగార్జున్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి,న్యూ డెమోక్రసీ పార్టీ నుండి లింగయాదవ్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ అధికారులు మొదట సర్వే నిర్వహించిన లిస్టులో ఉన్న లబ్దిదారులకు ఇండ్లు కేటాయించకుండా అర్హత లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడం విచారకరమన్నారు.ఈ విషయమై అనేకసార్లు కలెక్టర్‌కు, ఆర్డీవోకు,తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా ఎదల పక్షాన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విమర్శించారు.అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించేంతవరకు రాజకీయాలకతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మండల అధికారులు బీఆర్ఎస్ ఏజెంట్లుగా వ్యవహరిస్తుండడం తగదన్నారు .డబుల్ బెడ్ రూమ్ ఇండ్లో విషయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య అనుసరిస్తున్న విధానం ముమ్మాటికి ప్రజావ్యతిరేక విధానమని విమర్శించారు.ప్రజావ్యతిరేకులకు ప్రజల నుండి ఎప్పటికైనా వ్యతిరేకత తప్పదని విమర్శించారు.ఈ సభ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి, పార్టీ మండల నాయకులు వెలుగుమధు,చేగువేరా, మండల కమిటీ సభ్యులు సోమగాని మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, పులి ఈదయ్య మామిడి వెంకటేశ్వర్లు,బీఆర్ఎస్ నాయకులు సోమగాని జానకిరాములు,వీరమల్లువెంకట్, నాయకులు పి.నగేష్, సంద్ర మధు ,పి.నాగమణి, పి.దుర్గమ్మ,కె.సుగుణమ్మ, ఈ.మణెమ్మ ఎల్లయ్య పాల్గొన్నారు.



ఐఐటీ అడ్వాన్స్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-సూర్యాపేట

ఐఐటీ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని నారాయణ రీజినల్ ఇన్‌చార్జి జి.రమేశ్‌రెడ్డి తెలిపారు.సోమవారం స్థానిక 60 ఫీట్ రోడ్డులో నారాయణ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆదివారం ప్రకటించిన అడ్వాన్స్‌డ్ ఐఐటీ ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థలు రావిరాల జోన్‌లో విద్యను అభ్యసించిన సూర్యాపేటకు చెందిన విద్యార్థి బాలాజీరెడ్డికి ఆలిండియా 9 వ ర్యాంక్‌తో పాటు మరో 11 మంది జాతీయ ర్యాంకులను వివిధ కేటగిరీలో సాధించారని వివరించారు.ఓపెన్ కేటగిరీలో ఎం.వినిల్ కృష్ణ 687 ర్యాంక్,పీడబ్ల్యూడీ కేటగిరిలో వి. ప్రేమ్‌సంతోష్ 12 వ ర్యాంకు, ఎస్సీ కేటగిరీలో ఎం.సాయినాథ్ 101 ర్యాంక్, ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో ఎన్.రికిత్‌రెడ్డి 155 వ ర్యాంకు, ఓబీసీ కేటగిరీలో ఎం.మనస్విని 238వ ర్యాంక్, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో ఎం.లక్ష్మీ ప్రసన్న 256 ర్యాంక్, ఓబీసీ కేటగిరీలో డి. చెన్నకేశవగౌడ్ 396 ర్యాంకు సాధించారని పేర్కొన్నారు.జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరూ నారాయణ విద్యాసంస్థలలో చదువుతూ సూర్యాపేట ప్రాంతానికి చెందిన వారు కావడం మనందరికీ గర్వకారణమని తెలిపారు.ఈ ఫలితాలతో సూర్యాపేటకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారన్నారు.ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థుల అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ కీసరవెంకటరెడ్డి అధ్యాపకబృందానికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం చంద్రమోహన్‌రెడ్డి, ఏవో ఎం.కృష్ణం రాజు, సిబ్బంది ఎస్.కేశవులు, సీహెచ్.శంకర్,డి.నిఖిల్ పాల్గొన్నారు.

మునగాలలో హరితోత్సవం

నవతెలంగాణ-మునగాల

తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా మునగాలలో సోమవారం హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎలకబిందు నరేందర్‌రెడ్డి, సర్పంచ్ చింత కాయల ఉపేందర్ మొక్కలు నాటారు.ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ ఎల్ వెంకయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
మంగళవారం 20 జూన్ 2023

ఒకేసారి రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

రుణమాఫీఒకేసారి చేసి కొత్త రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిపశ్య పద్మ డిమాండ్ చేశారు. ఆసంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణమాఫీ ఒకేసారి చేసి కొత్త బ్యాంకు రుణాలు ఇవ్వాలని, ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాలను సవరించి రైతాంగాన్ని ఆదుకోవాలని పంటల నష్టపరిహారం రైతులకు కౌలు రైతులకు ఇవ్వాలని , మద్దతు ధరను డాక్టర్ స్వామినాథన్ కమిషన్ ప్రకారం నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని



రాయగిరి రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ,నకిలీ విత్తనాలను అమ్మేవారిని పీడీ యాక్ట్ కింద అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పైల యాదిరెడ్డి, జిల్లా కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి, ఉప్పుల కొమురయ్య , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ , చెక్క వెంకటేష్ ఎండి ఇమ్రాన్ సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, రైతు సంఘం నాయకులు కొమ్ము దయాకర్, సంగెం గణేష్ ,తెడ్డు ఆంజనేయులు, సాయిలు బిక్షం పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి అధికార రావడం కోసం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ మీరాబాయికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే



నెరవేర్చాలని రైతు రుణమాఫీ చేస్తామని ఏండ్లు గడుస్తున్నా అమలు చేయడంలేదన్నారు. లక్ష రుణమాఫీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోట రామచంద్రారెడ్డి మంచాల మధు బుగ్గ లక్ష్మయ్య గంగాదేవి సాయినాథ్ దుబ్బాక జగన్ ఎస్కే అలీ పాల్గొన్నారు .

'ప్రజా సేవ పేరుతో పేదల రక్తం తాగుతున్నరు'

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ప్రజాసేవ పేరుతో పేదల రక్తం బీర్లఐలయ్య తాగుతున్నాడాని, కర్రే వెంకటయ్య ను విమర్శించే స్థాయి ఐలయ్యకు లేదని ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవ పేరుతో ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య అనే వ్యక్తి కార్పొరేట్ హాస్పిటల్‌కు కొమ్ముకాస్తూ, బీర్ల ఫౌండేషన్ ఏర్పాటు చేసి వారిని సంప్రదించిన రోగులను ప్రయివేటు హాస్పిటల్ పాలు చేసి వారి నుంచి పైసలు దండుకొని, కమిషన్ల దందా చేస్తున్నరని పేర్కొన్నారు. అక్రమాలను ప్రశ్నించిన ప్రభుత్వ డాక్టర్ చిమ్మి శివకుమార్ పైన అక్రమ కేసులు చేయించారని ,ఆయన ప్రయివేటు వ్యక్తులతో దాడి చేసి, బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. బీర్ల ఐలయ్య బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని, తొందర్లోనే ఐలయ్య అవినీతి బాగోతం ప్రజాక్షేత్రంలో బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. నిరుపేదల ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించిన కర్రే వెంకటయ్య పై సభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేయడం స్థాయికి మించి మాట్లాడడం వారి ఒంటెద్దు పోకడలకు నిదర్శనమని అన్నారు. మరో మారు సమాజంలో గౌరవంగా బతుకుతున్న కర్రే వెంకటయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగురీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు ఆత్మ చైర్మన్ జల్లి నరసింహులు, బి ఆర్ ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, బొడపట్ల రాజు, బోడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శిగా సంపత్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసన సభ్యురాలు, గొంగిడి సునీత ,డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆలేరు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా దయ్యాల సంపత్‌ను నియమిస్తూ డీసీసీబీచైర్మెన్ సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే గొంగిడి సునీత కి, డీసీసీబీచైర్మెన్ మహేందర్ రెడ్డి కి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ కి, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య కి, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ కి, పత్తి వెంకటేష్ లకి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.పార్టీ ఆదేశాల అనుసరిస్తూ పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎ బాలస్వామి, జె.నరసింహులు , పి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ బహూకరణ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలోరోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి గ్రామ వికాస్‌లో భాగంగా సోమవారం జెడ్పీహెచ్ఎస్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్‌ను బహూకరించరించినట్లు రోటరీ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దత్తత గ్రామమైన తుక్కపురంలో హై స్కూల్ పిల్లలకు కంటి వైద్య పరీక్షలు బాలామృతం, తాగడానికి 250 గ్లాసులు పిల్లలు ఆడుకోవడానికి క్రీడా సామగ్రిని అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ మహేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి , సభ్యులు కారిపే నర్సిం గ్ రావు, శెట్టి బాలయ్య యాదవ్, మాజీ అసిస్టెంట్ గవర్నర్ పలుగుల ఆగేశ్వర్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్, గ్రామ కార్యదర్శి రాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఓబీసీ సెల్ మండల, మున్సిపల్ అధ్యక్షులుగా వెంకటేష్ గౌడ్, ఏసుదాసు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులుగా మండల పరిధిలోని పీపల్ పహాడ్ గ్రామానికి చెందిన నెల్లెంకి వెంకటేష్ గౌడ్‌ను నియామకం చేస్తూ జిల్లా అధ్యక్షులు గోదా రాహుల్ గౌడు సోమవారం రాజీవ్ స్మారక భవనంలో నియామకం పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా మున్సిపల్ ఓబీసీ సెల్ అధ్యక్షునిగా పట్టణ కేంద్రానికి చెందిన ఆవుల ఏసుదాసును నియమిస్తూ నియామకపు పత్రాన్ని



అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓబీసీ సెల్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. తమ నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి స్రవంతి, రాష్ట్ర ఓబిసి సెల్ వైస్ చైర్మెన్ తిరుపతి రవీందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయ రామచంద్రం, ఎంపి ఖయ్యూం, చెరుకు లింగస్వామి గౌడ్, నల్ల నరసింహ, ఎల్. భీమయ్య ఆవుల యేసు, వర్కాల రాము గౌడ్, కళ్లెం దయాకర్ రెడ్డి, ఊదరి శ్యామ్, కడెం లింగస్వామి, పార శ్యామ్, బోయపల్లి అరుణ్ కుమార్ గౌడ్, ఎర్ర గౌతమ్, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం పట్టణ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ కసుల భాస్కర్, బర్గ శ్రీనివాస్, భీమ గాని ప్రభు,మక్సు , సాయి, చంటి,. సంపత్, శీను,చంద్రం తదితరులు పాల్గొన్నారు.



కనకదుర్గ హుండీ లెక్కింపు



ఆలేరు రూరల్ :మండలంలోని కొలనుపాక గ్రామంలో కనకదుర్గ దేవాలయ ప్రాంగణంలో అలయ కమిటీ పర్యవేక్షణలో హుండీని లెక్కించగా రూ.35 వేల పండుగ సందర్భంగా వచ్చాయని గ్రామ సర్పంచ్ ఆరుట లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, మాజీ సర్పంచ్ మోత్కూర ఐలయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ మామిడాల నర్సింలు ,సంఘం అధ్యక్షులు చాడ నాగరాజు, బె దరబోయిన సిద్ధిరాములు, కరుణాకర్ ,బాలయ్య ,కనకయ్య ,గుర్రాల శ్రీను , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రయ్య ఆశయాన్ని సాధిస్తాం



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

ప్రజా ఉద్యమాల ద్వారానే పాలకూర చంద్రయ్య ఆశయాలు కొనసాగిస్తామని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని కొత్తలాపురం గ్రామంలో పాలకూర చంద్రయ్య 26వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దోనూరు నర్సిరెడ్డి మాట్లాడారు.చంద్రయ్య చిన్ననాటి నుండే వామపక్ష భావాలకు ఆకర్షితుడై సిపిఐ(ఎం) లో చేరి ప్రజల సమస్యలపై పోరాటం చేశారన్నారు.పేదలకు పోరంబోకు భూములు ఇప్పించడంలో పార్టీ సహకారంతో పేదలు చెందే విధంగా పోరాటం చేసినట్టు గుర్తు చేశారు.గీత కార్మికుల సమస్యలపై నిరంతరము పనిచేశారన్నారు.చంద్రయ్య లారీ ప్రమాదంలో మరణించినా ఆయన జ్ఞాపకాలు ఆయన పోరాట స్మృతులు మన ముందున్నాయన్నారు.ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోవాలని పిలిపించినారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జనగల నరసింహ, ఉప్పలపల్లి బాలకృష్ణ,పొట్ట నగేష్,అల్లం దేవి చెరువు గ్రామ శాఖ కార్యదర్శి గంగాదేవి బిక్షపతి,రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు చిరగోని మారయ్య,గుండు దశరథ,డివైఎఫ్ఐ నాయకులు సులువు వెంకటేష్,జెనగల రాజు, చంద్రయ్య కుటుంబ సభ్యులు పాలకూరల జయమ్మ,కుమారులు నవీన్ కుమార్ ప్రవీణ్,పాలకూర మారయ్య, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు

హరిత తెలంగాణ సాధనలో ప్రభుత్వం ముందడుగు

- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-అడ్డగూడూర్



హరిత తెలంగాణ సాధనలో ప్రభుత్వం ఎప్పుడూ ముందడుగు ఉంటుందని విద్యు శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గం లో హరితోత్సవం వేడుకలలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి, శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ పాల్గొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో వారు మాట్లాడుతూ: 2014 ముందు అటవీశాఖ కు పరిమితమైన మొక్కలు నాటే కార్యక్రమాన్ని పట్టించుకునే నాథుడే లేకున్నా కేసీఆర్ ముఖ్యమంత్రి పునర్జీవనాన్ని తెలంగాణ సమాజంలో ప్రతి ఒక్కరి మదిలో ఎక్కేలా చేయడంలో కేసీఆర్ పాత్ర కీలకమని అన్నారు . నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం నేడు పచ్చని పంటలతో మైదాన ప్రాంతం నిండుగా దట్టమైన చెట్లతో చూడ ముచ్చటగా ఉందని అంటే ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తెలంగాణకు హరితహారం కార్యక్రమం వల్లే సాధ్యమైందని అన్నారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో మానవుడి మనుగడ ఆయా ప్రమాణం తగ్గడానికి ప్రధాన కారణం పర్యావరణ కాలుష్యమే అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతను , అనారోగ్యం చెట్లను పెంచడం ద్వారానే అడ్డుకట్ట వేయవచ్చని హరితహారం కార్యక్రమం లో ముఖ్యమంత్రి కేసీఆర్ కీలకం మని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి కలెక్టర్ ప్రమీల సత్పతి, అడిషనల్ కలెక్టర్ తివారి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాదు, జనార్దన్ రెడ్డి సత్యం గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హరితహార దినోత్సవం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దండు మల్కాపురం గ్రామంలో ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్క నాటి నీరు పోశారు. అదేవిధంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తంగేడు వనంలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పాల్గొని మొక్క నాటి నీరు పోశారు. అనంతరం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన హరితహారం కార్యక్రమం తో తెలంగాణ అంతటా పచ్చదనంగా నిండిపోయింది అన్నారు. తెలంగాణ మొత్తం పచ్చని చెట్లతో నిండిపోయింద నీ తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీ కేంద్రంలో హరితహారం కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మొక్క నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, సర్పంచ్ వెల్మర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా, హరిత దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విభాగం హరిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ఎన్‌సీసీకాడెట్లచే ర్యాలీ నిర్వహించి పాఠశాలలో మొక్కలను నాటారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్, ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్ ,శ్యామసుందరి, సాంబశివ, నవీన్, కవిత, మేరీ స్వరూప రాణి, స్వర్ణలత, ఖాజా అలీ, పిడి మురళి, రవి, సత్యనారాయణ, వేణు, మీరా, దుర్గమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : తెలంగాణ హరితహారం దేశానికే ఆదర్శమని ఎంపీపీ సుధీర్ రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవ కార్యక్రమాన్ని మండలం సోలిపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరిత,ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ మాలని,సర్పంచ్ నవీన్ గౌడ్, అధికారులు,అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది , ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

ఆలేరురూరల్ : వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ వర్షపాతం తగ్గుతూ వాతావరణ సమతుల్యం దెబ్బతింటుందని అందుకు



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడానికి ముందుకు రావాలని సర్పంచ్ వంగాల శ్రీశైలం అన్నారు. సోమవారం మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో తెలంగాణ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా హరిత దినోత్సవం పురస్కరించుకొని ఉపాధిహామీ కూలీలు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇందిరా, అంగన్వాడి టీచర్ కావ్య ,ఫీల్డ్ అసిస్టెంట్ నరేందర్ ,వి బి కే రాజలక్ష్మి ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ : హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి కోరారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరిత దినోత్సవాన్ని



పురస్కరించుకొని సోమవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చదనం పెంచి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. హరిత తెలంగాణ సాధన కోసం నాటిన మొక్కలను సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలని మోత్కూర్ జడ్పీటీసీ గోరుపల్లి శారదా సంతోష్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మోత్కూర్ మండలం అనాజీపురంతో పాటు గ్రామాల్లో, మున్సిపల్ కేంద్రంలో మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, కమీషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు, సర్పంచ్ ఉప్పల లక్ష్మమ్మ యాదయ్య, ఎంపీడీవో మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన హరితహారంలో భాగంగా సోమవారం మండలంలోని జనంపల్లి గ్రామంలో రామన్నపేట ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్సై శోభారాణి మాట్లాడుతూ హరితహారంలో పెట్టిన ఈత చెట్లను గీత కార్మికులు ఉపయోగించుకుని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పులి భిక్షం, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ తిరుమలేష్, రావుజీ, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ- భువనగిరి రూరల్

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావలసిన 9నెలల పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏడి ప్రశాంత్ రెడ్డి కి, మండల విద్యాశాఖ కార్యాలయంలో వేరు వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వంట కార్మికులకు 9, నెలలు గా కోడి గుడ్ల బిల్లులు, గౌరవ వేతనాలు, వంట బిల్లులు పెండింగులో ఉన్నాయని అవి వెంటనే అందించాలని కోరారు. బకాయిలను వెంటనే విడుదల



చేయాలని లేనిపక్షంలో జులై1 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన వంట కార్మికుల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిన్నా కృష్ణ ముంతాజ్ బేగం, అనసూర్య, లక్ష్మి, సంధ్య, లలిత్, నర్మల, సునీత, పర్వీన్, వాణి, అరుణ, వసంత, యాదమ్మ లు పాల్గొన్నారు.

అండర్‌పాస్ బాధితుల నిరసన

నవతెలంగాణ- ఆలేరుటౌన్

అండర్ పాస్ ,రోడ్డు వెడల్పు నిర్మాణ పనులలో భాగంగా పట్టణంలోని అండర్‌పాస్ నిర్వాసితులు వెంటనే ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు చేపట్టు పనులకు సహకరించాలని ఆర్ అండ్‌బీడీఈబిలియా నాయక్, తహసీల్దార్ రామకృష్ణ బాధితులకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో సోమవారం పోచమ్మ దేవాలయం నుండి రైల్వే గేట్ సీపీఐ(ఎం) కార్యాలయం వరకు ఇండ్లు కోల్పోతున్న బాధితులను వారు కలిశారు. నష్టపరిహారం అందని వారికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.



నష్టపరిహారం అందని బాధితులు తమను తహసీల్దార్ కార్యాలయంలో తమ పత్రాలను తీసుకొని స్వయంగా కలవాలని తహసిల్దార్ రామకృష్ణ బాధితులను కోరారు. నష్టపరిహారం అందిన వారు వెంటనే ఇండ్లు ఖాళీ చేసి నిర్మాణ పనులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్ మాట్లాడుతూ అండర్‌పాస్ బాధితులలో ఇప్పటికీ దాదాపు పది మంది వరకు తగిన నష్టపరిహారం అందలేదని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య బాధితులకు తగిన నష్టపరిహారం తప్పకుండా అందుతుందని టోకెన్లు వారికి అందాయని , నిధులు విడుదల చేసేందుకు ఉన్నతాధికారులతో కలిసి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, సిబ్బంది, అండర్ పాస్, బాధితులు పాల్గొన్నారు.

ప్రజాస్వామికవాదులపై ఉపా చట్టాన్ని ఎత్తేయాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

ప్రజాస్వామికవాదులపై ఉపా చట్టాన్ని ఎత్తేయాలని పీఓడబ్ల్యూ జాతీయకన్వీనర్ సంధ్య అన్నారు. సోమవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ప్రజా సంఘాల నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజలపై జరుగుతున్న దాడులను దౌర్జన్యాలను అణచివేతను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ప్రజల తరపున నిలబడి నిజాయితీగా కొట్లాడుతున్న మేధావులపై పౌర హక్కుల నాయకులపై ప్రజాసంఘాల నాయకులు పై అక్రమంగా తప్పుడు కేసులు పెట్టి ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే గొంతుకలను అణిచివేసే కుట్రలో భాగమే అన్నారు . తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి ఉద్యమంలో ముందు బాగాన నిలబడిన హక్కుల నాయకులు ప్రజాస్వామిక వాదులు మేధావులు మావోయిస్టులతో సమావేశమయ్యారని తప్పుడు ఆరోపణలతో కేసులు బనయించడాని ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

21న వేముల మహేందర్ ద్వితీయ వర్ధంతి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ - భువనగిరి



వ్యకాస జిల్లానాయకులు వేముల మహేందర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఈనెల 21న పట్టణంలోని సుందరయ్య భవనంలో " భూమి - సామాజిక గౌరవం" అనే అంశంపై నిర్వహిస్తున్న జిల్లా సదస్సులో వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం సుందరయ్య భవన్‌లో జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వేముల మహేందర్ తన జీవితాంతము కష్టజీవుల, కార్మికుల, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల అమలు కోసం జీవితాంతం పనిచేసి గొప్ప నాయకుడని కొనియాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శిగా, యాదాద్రి భువనగిరి జిల్లాలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షునిగా, డివిజన్ కార్యదర్శిగా అనేక బాధ్యతలు నిర్వహిస్తూ నిరంతరం భూమిలేని పేదలకు భూమి కావాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెంచాలని అనేక పోరాటాలు నాయకత్వం వహించారని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య , రాచకొండ రాములమ్మ , జిల్లా సహాయ కార్యదర్శులు సల్లూరి కుమారు , సిరిపంగి స్వామి, కూకుట్ల చొక్కాకుమారి, జిల్లా కమిటీ సభ్యులు మామిడి స్వరూప, దొడ్డి బిక్షపతి, మెతుకు అంజయ్య,బోయ యాదయ్య, బొల్లెపల్లి కిషన్, మేడబోయిన శ్రీనివాస్, పిట్టల శ్రీను పాల్గొన్నారు.

వలిగొండ : ఈనెల 21న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు వేముల మహేందర్ రెండవ వర్ధంతిని నిర్వహించడం జరుగుతుందని వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం మండల కార్యదర్శి కలుకూరి రామచందర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేముల మహేందర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తూ నిరంతరం వ్యవసాయ ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం పని చేశారన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సిర్పంగి స్వామి జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి నాయకులు రుద్ర పెల్లి లింగయ్య కంబాలపల్లి మల్లేశం కల్యూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

రాజాపేట : మండలంలోని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగాకేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పారీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెడిదేనర్సింలు, పాండవుల బసవయ్య, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కాలేజీల్లో ఉచిత సీట్లు సాధించిన హైస్కూల్ విద్యార్థులు

- సీట్లు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మోత్కూర్ :మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన 8 మంది విద్యార్థులు కార్పొరేట్ కాలేజీల్లో డీఆర్డీఏ ద్వారా ఉచిత సీట్లు సాధించారని పాఠశాల హెచ్ఎం టి.అంజయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలకు చెందిన విద్యార్థులు పత్తి ఉదయశ్రీ, కడమంచి భవాని, అంగడి పల్లవి, చెరుకు భవ్యశ్రీ, వయ్య అంజెలినా, కొండకింది జోసెఫ్ రెడ్డి, పట్వారి మణికుమార్, గుండు సాయిదీప్ డీఆర్డీఏ ద్వారా ఎంపికయ్యారన్నారు. కార్పొరేట్ కాలేజీలో ఉచిత సీట్లు సాధించిన విద్యార్థులను ఆయనతో పాటు ఉపాధ్యాయులు రాంప్రసాద్, దుర్గాప్రసాద్, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, వెంకటాచారి, రవి, మంజుల, లత, సైదులు తదితరులు అభినందించారు.

నవతెలంగాణ

బాదె రామన్న ఆశయాల కోసం ఉద్యమిస్తాం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాదె రామన్న ఆశయాల కోసం ఉద్యమిస్తామని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞానకేంద్రంలో రామన్న చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుశంకర్, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కునుకుంట్ల సైదులు,ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు సామనర్సిరెడ్డి, పీవైఎల్ జిల్లా నాయకులు వీరబొయిన రమేష్,పార్టీ టౌన్ నాయకులు పెద్దింటి అశోక్, వినోదరెడ్డి, దుదిపాల ప్రవీణ్,నాగయ్య,కార్తిక్,గోపి తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని ఐక్యం చేసిన ధీశాలి రాహుల్‌గాంధీ

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశ వ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు భారత్ జోడో యాత్ర పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్‌గాంధీ మాత్రమేనని డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు.సోమవారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన రాహుల్ ాంధీ జన్మదిన వేడుకలలో ఆయన మాట్లాడారు.భారత దేశ ప్రజలను ఏకం చేయడం వారి సమస్యలను వినడం లక్ష్యంగా పెట్టుకొని యాత్రను విజయవంతం చేసుకుని, కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి అండగా రాహుల్‌గాంధీ నిలుస్తున్నారని తెలిపారు.2004 ,2009 రెండు పర్యాయాలు ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్‌గాంధీకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు,పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ,వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణిశ్రీనివాస్,టీపీసీసీ ఎస్సీ సెల్ వైస్‌చైర్మెన్ చింతతమల్ల రమేష్,ఆత్మకూర్‌ఎస్ మండలఅధ్యక్షుడు కందాల వెంకట్‌రెడ్డి,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పిడమర్తి మల్లయ్య,చెరుకురాము, అధికార ప్రతినిధి కుందామల్ల శేఖర్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ళ కరుణాకర్‌రెడ్డి,జిల్లా కాంగ్రెస్ సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ యలగందుల సాయినేత, వల్దాసు శ్రీను రెబల్,కాంగ్రెస్ ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు రావుల రాంబాబు,రెడ్‌హౌస్ ఇన్‌చార్జి నరేందర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు , కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, గంధంయాదగిరి, షాబుద్దీన్ ,కర్రి సుబ్బారావు, డాక్టర్ వహీద్ ,పట్టణ ఉపాధ్యక్షులు బాగ్దాద్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి పాలూరి సత్యనారాయణ ,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, బాబా, జిల్లా కార్యదర్శి కాంపాటి శ్రీనివాస్ , పిడతల శ్రీను, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి రజనీకాంత్, చామర్తి బ్రహ్మం ,అలీ, దావెల్ ,తదితరులు పాల్గొన్నారు.

24న ప్రగతిసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 24న జరగబోయే బీఆర్ఎస్ ప్రగతిసభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి కోరారు.సోమవారం 306వ బూత్ స్థాయి ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జి కందుకూరి ప్రవీణ్, మూల వెంకట్‌రెడ్డి, పయ్యాముల వెంకన్న, వంగాల యాదగిరి, పులిగిల్ల యాదగిరి, సత్యనారాయణ, రమేశ్,భిక్షం, వెంకట్‌రెడ్డి, ఈశ్వర్, అంజన్న, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలో సోమవారం హుజూర్నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గారి ఆదేశాల మేరకు ముగ్గురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చెక్కులు పొందిన లబ్ధిదారులు ఎల్లప్పుడూ కేసీఆర్, సైదన్న కారు గుర్తుకే ఓటు వేస్తామని కంఠాపదంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ముగ్గురు లబ్ధిదారులకు 70 వేల రూపాయల నగదు అందజేయడం జరిగింది. నియోజకవర్గం లోని పేద కుటుంబాలను ఆదుకోవడంలో బిఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గారికి దక్కుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు వి రంగాచారి, షేక్ మై బిల్లీ, మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల నరసింహారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గోవిందరెడ్డి, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవరెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏరియాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం రోగులకు బాలింతలకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగని నాగన్న కౌన్సిల్ ఫ్లోర్‌లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్,సీనియర్ నాయకులు సామలశివారెడ్డి,పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్,గళ్ళ వెంకటేశ్వర్లు,బాజిమంచి గిరిబాబు, జక్కుల మల్లయ్య, కోల మట్టయ్య, ఎం.సత్యనారాయణ,పి.రామ్మూర్తి, రాము, పెద్దబ్బాయి, సావిత్రి గోపి రాము తదితరులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను కాపాడాలి

నవతెలంగాణ-చివ్వెంల

మొక్కలను కాపాడాలని ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్ అన్నారు.సోమవారం మండలంలోని ఉండ్రుగొండ గ్రామంలో ఎస్ఆర్ఎస్పీ కాలువ పక్కన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సీఎం కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారం కార్యక్రమం సందర్భంగా స్థానిక సర్పంచ్ పల్లేటి శైలజ నాగయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మనం నాటే మొక్కలు మనకు ఆరోగ్యాన్ని ఆయుష్‌ను పెంచుతాయని తెలిపారు. నాటిన మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ బద్రు, డీఈ శ్రీనివాస్, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మీ, ఎస్సై విష్ణు, సర్పంచ్ పల్లేటి శైలజ నాగయ్య,ఎంపీవో గోపి, ఏపీఓ నాగయ్య, ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ బాబు నాయక్,పంచాయతీరాజ్ ఏఈ లింగానాయక్, ఇరిగేషన్ ఏఈ సుజాత, పంచాయతీ కార్యదర్శులు కవిత, మధు,టీపే దుర్గ,ఉపాధి హామీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

తుంగతుర్తి : అటవీశాతాన్ని పెంచాలన్న సదుద్దేశంతో సీఎం కేసీఆర్"తెలంగాణకు హరితహారం"అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి,రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు కోట్ల మొక్కలను నాటి సంరక్షించడంతో రాష్ట్రం హరితవనంలా మారిందని తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్ అన్నారు. మండలపరిధిలోని గానుగుబండ గ్రామంలో ఎంపీపీ సంపాదవనాన్ని ప్రారంభించి,మొక్కలు నాటి మాట్లాడారు.ఈ మేరకు హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ఊరూరా నర్సరీలను ఏర్పాటు చేసిందని అన్నారు.హరితహారంలో అన్ని శాఖల అధికారులను, ప్రజాప్రతినిధులను,ప్రజలను భాగస్వామ్యం చేయడంతో హరితహారం కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి,ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్, ఏపీవో కృష్ణయ్య,పంచాయతీ



తిరుమలగిరిలో...

కార్యదర్శి కృష్ణ,ఈసీ భిక్షం,టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఉపసర్పంచ్ పరమేష్, గుండగాని శ్రీను,దుర్గయ్య,శ్రీహరి,సూర్యప్రకాష్,నాగమ్మ, చంద్రయ్య, జ్యోతి, వెంకన్న ,ప్రవీణ్ ,సోమయ్య, యాదయ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ఎస్ :మండలపరిధిలోని గ్రామాలలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు.అధికారులు, ప్రజాప్రతినిధులు కమ్యూనిటీ ప్లాంటేషన్ కార్యక్రమం ద్వారా కాలువలు, రోడ్ల వెంట మొక్కలు నాటారు.పుప్పాలగూడెం రోడ్డుకు మండల స్థాయి అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్ప, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, ఎస్సై యాదవేందర్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈ నగేష్, ఏఈ రామారావు, ఎంపీఓ సంజీవ, అర్ఐ అంజయ్య, సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, పీఏసీఎస్ చైర్మెన్ కొణతంసత్యనారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, రాము, శ్రీకాంత్, నెమ్మికల్‌లో సర్పంచ్ దావిద్,ఎంపీటీసీ ముత్తయ్య, శ్రీకాంత్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ :పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి అన్నారు.మండలపరిధిలోని కూచిపూడి, గుడిబండ గ్రామాల్లో హరితహారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.అనంతరం అవగాహనా ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ శెట్టి సురేష్‌నాయుడు, ఎంపీడీఓ విజయశ్రీ,వార్డు సభ్యులు అబ్దుల్ నబీ,మండల మహిళాధ్యక్షురాలు గీత, గ్రామశాఖ అధ్యక్షులు సలీం, నాగయ్య,పంచాయతీ కార్యదర్శులు జీవిత,ఫాతిమా, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో దేశంలోనే మొదటిస్థానంలో ఉన్న తెలంగాణ అని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. పట్టణంలో హరిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మెగా హరితహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ లో పచ్చదనం పెంపుపై ప్రత్యేక ద్రుష్టి పెట్టి తెలంగాణకు హరితహారం అనే పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కిశోర్‌కుమార్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మీపతిరాజ్, బీఆర్ఎస్ నాయకులు అనంతసైదయ్య, ఏంపటి మధుసూదన్, పట్టణ కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, కందుల చంద్రశేఖర్, కోట మధుసూదన్, మామిడి రామారావు, మదర్ షేక్, దేవమణి, వంటిపులి శ్రీనివాస్, మైస రమేష్, ప్రభుత్వ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది,



కోదాడలో...

నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి:హరితహారంతో ఆకుపచ్చని తెలంగాణ ఆవిష్కృతం జరిగిందని బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.ఖానాపురం గ్రామంలో తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా నిర్వహించే తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, ఎంపీపీ చందూరు వెంకటేశ్వర్లు, సర్పంచ్ జొన్నగడ్డ శ్రీనివాసరావు, ఎంపీటీసీ గింజపల్లి రమేష్, తహసీల్దార్ సంతోష్ కిరణ్, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్,పారెస్ట్ ఆఫీసర్ లక్ష్మీపతిరావు, ఎంపీడీవో విజయ,బిఆర్ఎస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, ఈదుల కృష్ణయ్య,వెంపటి మధు,ఆయా గ్రామాల సర్పంచులు వెంకటేశ్వర్లు, భూపతి, లీలావతి బాబు, వెంకటప్పయ్య,ఎంపీటీసీలు నారాయణరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సంతోష్,రాంప్రసాద్ పాల్గొన్నారు.అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం త్రిపురవరంలో ఆరోగ్యసిబ్బందితో కలిసి డాక్టర్ లక్ష్మీప్రసన్న మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రత్నమేరీ, కళావతి, విజయకుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల రాధా మహేశ్వరి, గీత , పద్మావతి , రమాదేవి, జ్యోతి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.చెట్లు మనుగడకు నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి,బత్తుల శ్రీను కౌన్సిలర్లు కుదురుపాక శ్రీలత, పత్తేపురం సరిత, గిలకత్తుల ప్రియలత రాముగౌడ్, హనుమంతు,సందీప్ నేత,షకీల్ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక మార్కెట్‌యార్డులో మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య, మార్కెట్ వైస్‌చైర్మెన్ రాంరెడ్డి, సూపర్వైజర్ అల్తాఫ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: హరిత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు ఎస్ఏ రజాక్ అన్నారు. మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితోత్సవం లో పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న,జెడ్పీటీసీ కన్నా సురంభ వీరన్నగౌడ్, వైస్ఎంపీపీ శ్రీరాంరెడ్డి, సర్పంచులఫోరం మండల అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ ఎస్ఏ ఇంతియాజ్,కాతున్ రజాక్, ఎంపీడీవో సరోజ, తహసీల్దార్ అమీర్‌సింగ్, మండల వ్యవసాయ అధికారి వికాస్‌పాటిల్, ఎంపీఓ రాజేష్‌గౌడ్, ఈసీ చారి, టీఏ అశోక్, వడ్డానం మధుసూదన్, కొలగాని వెంకన్న పాల్గొన్నారు.

దేశానికి పచ్చతోరణంగా తెలంగాణ

పెన్‌పహాడ్ :దేశానికి పచ్చతోరణంగా తెలంగాణ మారుతుందని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితహరం కార్యక్రమాన్ని మండలకేంద్రంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ రోడ్డు నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు సీసీరోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, ఇన్‌చార్జిఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ పద్మ, ఏవో కృష్ణసందీప్, ఎంఈఓ రవి, ఎంపీఓ నరేష్, ఈసీ ఏకస్వామి, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీసీలు చెన్నయ్య, సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత తదితరులు పాల్గొన్నారు.

250 కిలోల బెల్లం, 5 కిలోల పట్టిస్వాధీనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రొవిషన్ ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్ మెంట్ సిబ్బంది కలిసి నిర్వహించిన రూట్ వాచ్‌లో విజయవాడ నుండి కొత్త తండాకు ఏపీ 29 బీడీ1743 కారులో తరలిస్తున్న 250 కేజీల నల్లబెల్లం, ఐదు కేజీల పట్టికను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.నాగార్జున రెడ్డి తెలిపారు.బెల్లం తరలిస్తున్న కారును ఎక్సైజ్ వాహనానికి తగిలించి ముగ్గురు వ్యక్తులు పారిపోయారన్నారు.టాటా ఇండికా కారునును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.పారిపోయిన ముగ్గురు వ్యక్తులు ధరావత్ రాజా తండ్రి సూర్య మాలోతు లచ్చిరాం తండ్రి సైదా మాలోత్ నర్సింహ తండ్రి బోడియాగా గుర్తించి వారిపై కేసు నమోదు చేశామన్నారు.అదేవిధంగా మఠంపల్లి గ్రామంలో నారాశ్రీను,బానోతు దేవా, గరిడేపల్లి మండలంలో ఆరుగురు సారా విక్రయదారులను తహసీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎస్సై సతీష్‌రెడ్డి,శేఖర్, నాగరాజు, రవి, నాగరాజు, రమేష్, ధనుంజయనాయుడు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శివాలయానికి ఫ్యాన్లు బహూకరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని శివాలయానికి భక్తుల సౌకర్యార్థం రెండు వాల్‌ఫ్యాన్లను బహూకరించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్ మాట్లాడుతూ శివాలయానికి వచ్చే భక్తులు ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న భక్తులకు సౌకర్యంగా ఉండాలనే ఉద్దేశంతో రెండు ఫ్యాన్లు మున్సిపల్ కేంద్రానికి చెందిన దుంపల కృష్ణారెడ్డి బహూకరించారన్నారు.వారికి మా లయన్స్ క్లబ్‌తో పాటు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి ఐత శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, గుండాభాస్కర్, కందుకూరు కృష్ణమాచారి, మంద పద్మారెడ్డి, లక్ష్మణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని లింగాల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్న సోమవారం ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఏకరూప దుస్తుల వలన ధనిక, బీద, అనే వ్యత్యాసం లేకుండా అందరూ సమానమనే భావన పిల్లలు కలగడానికి ఏకరూప దుస్తులను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సీహెచ్.రాములు, ఎస్‌ఎంసీ చైర్మెన్ రణపంగ నర్సయ్య, ఉపాధ్యాయులు సుదర్శన్, గోవింద, శ్రీనివాసరెడ్డి, జ్యోతిర్మయి, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌బూత్‌ల పరిశీలన

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికారులు పోలింగ్‌కు సంబంధించిన భద్రత ఏర్పాట్లు చూస్తున్నారు.మండలంలోని గ్రామాల్లో సోమవారం పోలింగ్‌బూత్‌లను అధికారులు పరిశీలించారు. మండలంలోని ఏనుబాముల, కోటినాయక్‌తండా, పాతసూర్యాపేట, నెమ్మికల్, ఇస్తాలపురం, గట్టికల్, పాతర్లపాడు గ్రామాల్లో తహసీల్దార్ పుష్ప, ఎస్సై యాద వేందర్‌రెడ్డి, ఆర్‌ఐఅంజయ్య,బీఎల్‌ఓలు పరిశీలించారు.

అందుబాటులో జీలుగు విత్తనాలు

నవతెలంగాణ-మునగాల

మండల వ్యవసాయ కార్యాలయానికి 79.8 క్వింటాల జీలుగు విత్తనాలు మంజూరైనట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి బాణోత్ అనిల్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.30కిలోల విత్తనాల ధర 2407.50 కాగా సబ్సిడీ1564.80 పోను రైతులు రూ.842.70 చెల్లించాలని చెప్పారు.కావల్సిన రైతులు ఆధార్,పట్టాదారుపాసుపుస్తకం జిరాక్స్‌తో మునగాల సింగిల్ విండోలో సంప్రదించాలని కోరారు.వానాకాలం పంటపొలాల్లో జీలుగు విత్తనాలు నాటి భూసారం పెంచుకోవాలని రైతులకు సూచించారు.

వయోవృద్ధులపై వేధింపులను అరికట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వయోవృద్ధులపై జరుగుతున్న వేధింపులను అరికట్టాలని, వీటిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్.రామచంద్రారెడ్డి తెలిపారు.సోమవారం వయోవృద్ధుల వేధింపుల నివారణ వారోత్సవాల్లో భాగంగా జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో గల జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ కార్యాలయం నుండి మినీట్యాంక్ బండి వరకు ప్లకార్డులు ధరించి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వయోవృద్ధుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.అప్పిలేట్ ట్రిబ్యునల్ ప్రకారం 90 రోజుల్లో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, కానీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని తెలిపారు.జిల్లాకేంద్రంలో డి కేర్ సెంటర్‌తో పాటు వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. సీనియర్ సిటిజన్స్ కు ఉచిత రైలు, బస్సుపాస్ సౌకర్యం కల్పించాలన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కార్పొరేట్ హాస్పిటల్స్ నందు ఉచిత వైద్య సౌకర్యంఅందించాలన్నారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ జిల్లా నాయకులు మహాకాళి సోమయ్య, శ్రీపాద భాస్కరాచారి, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య ,కర్నాటి కృష్ణ, కందిబండ సూరయ్య, సరస్వతి భట్ల అన్నపూర్ణ, దాచేపల్లి సుజాత, విజయమ్మ,భాగ్యమ్మ కక్కిరేణి వెంకటేశ్వర్లు, మిర్యాలసుధాకర్, చెరుకుపల్లి చంద్రకళ,వాసా నాగేశ్వర్‌రావు, డి.సుభాష్,కాకి మల్లారెడ్డి,ఏ.సత్యనారాయణ,దండవెంకటరెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ రుణాల దరఖాస్తు గడువు పొడిగించాలి

నవతెలంగాణ-మద్దిరాల

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బీసీ 15 ఉపకులాల లక్ష రూపాయల కోసం దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలని లబ్దిదారులు కోరుతున్నారు. ప్రభుత్వం ఈ నెల 20 తారీకు వరకే చివరి తేదీ ప్రకటించడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు.సోమవారం మండలకేంద్రంలో లబ్దిదారులు కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాల కోసం గుంపులు గుంపులుగా వచ్చి ఇంటర్నెట్ ఆలస్యంతో అందరికీ సర్టిఫికెట్లు అందకా మీసేవ, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఆవేదన వ్యక్తంచేశారు.ప్రభుత్వం వెంటనే సమస్యను గమనించి దరఖాస్తు గడువు పొడగించాలని కోరుతున్నారు.

జిల్లాను పచ్చని తివాచీగా మార్చేందుకు ప్రత్యేక కృషి

● కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాను పచ్చని తివాచీగా మార్చేందుకు మొక్కలు విరివిగా నాటాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవ కార్యక్రమంలో జిల్లాలో గల 475 గ్రామ పంచాయతీ పరిధిలో 556 ప్రాంతాలను గుర్తించి 215976 మొక్కలను నాటామన్నారు.జిల్లాలో అటవీశాతం తక్కువ ఉన్నందున ప్రభుత్వభూములు, రహదారులు, పాఠశాలలు, కళాశాలల్లో అలాగే కాలువలకు ఇరువైపులా, గృహాల్లో, పారిశ్రామిక వాడల్లో విరివిగా మొక్కలు నాటాలని తెలిపారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి అందించేందుకు మనవంతు కృషి చేయాలన్నారు.ఇప్పటికే హరితహారం ద్వారా జిల్లాలో 52 లక్షల మొక్కలు నాటే లక్ష్యం ఉందన్నారు.అన్ని నర్సరీలలో నాటేందుకు మొక్కలు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు.వాతావరణం సమతుల్యాంగా ఉండాలనే మొక్కలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.అనంతరం జెడ్పీకార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, జెడ్పీటీసీ పుల్లారావు, సీఈఓ, దూపాటి రవి, ఎంపీడీఓ పాల్గొన్నారు.



ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రంలోని చౌరస్తాలో సోమవారం భావిభారత ప్రధాని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య కేక్‌కట్ చేశారు.అనంతరం ప్రజలకు మిఠాయి పంపిణీ చేశారు.అనంతరం మండలఅధ్యక్షులు ఎలిసోజ్ నరేష్ మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు అవిశ్రాంతంగా రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర భారత ప్రజలకు భరోసాగా నిలిచిందన్నారు.ఈ యాత్రతో ప్రజావ్యతిరేక బీజేపీ, బీఆర్‌ఎస్ పాలకుల్లో వణుకుమొదలైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, మైనార్టీ నియోజకవర్గ సెల్ చైర్మెన్ మహ్మద్ హఫీజ్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంట అమరేందర్‌రెడ్డి, గుండెపురి ఎంపీటీసీ ధరావత్ జుమ్మిలాల్, ఎస్టీ సెల్ మండల చైర్మెన్ గుగులోతు ప్రేమ్‌ప్రసాద్, కౌన్సిలర్ భాస్కర్, సర్పంచ్ రామోజీ, మండల నాయకులు కన్నెబోయిన మల్లయ్య, రాములునాయక్, రాందన్, యూత్ కాంగ్రెస్‌మండల అధ్యక్షులు కందుకూరి విశ్వేశ్వర్, కుర్ర శ్రీను,గుండెపురి గ్రామ శాఖ అధ్యక్షులు బాలకృష్ణ, కొక్య నాయక్‌తండా గ్రామశాఖ అధ్యక్షులు సుధాకర్, మర్రికుంట గ్రామ శాఖ అధ్యక్షులు బానోతుభాస్కర్, మున్సిపల్ 15వ వార్డు ఇన్‌చార్జి దొంతరబోయిన నర్సింహ,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చింతకాయల సుధాకర్, బోర్ల వంశీ, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తపల్లి ఉపేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పేరాలనరేష్, చెన్నబోయినమధు, రవి, వెంకన్న, నాగేంద్రాచారి, యశ్వంత్, కల్యాణ్, వెంకన్న, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యంతో పాటు 12రకాల నిత్యావసర వస్తువులు ఉచితంగా ఇవ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలోని రేషన్ షాపులలో సన్నబియ్యంతో పాటు 12 రకాల నిత్యవసర వస్తువులను ఉచితంగా ఇవ్వాలని పీడబ్ల్యూ, పీడీఎస్‌యూ, పీవైఎల్ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఆయా సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టరేట్‌లోని జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో డీటీ ప్రియాంకకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయనితెలిపారు. అలాగే 450 రూపాయలు ఉన్న గ్యాస్ ధర 1250 రూపాయలకు చేరిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను దుయ్యబట్టారు. ఇప్పటికైనా వంటగ్యాస్‌ను సబ్సిడీతో 500 రూపాయలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, కోశాధికారి జయమ్మ, పీవైఎల్ జిల్లా నాయకులు వీరబాబు,శ్రీకాంత్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు సింహాద్రి,నితిన్, మౌనిక, సునీత, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపై దాడి.. పత్తిదగ్ధం

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

మండలపరిధిలోని ముక్కుడుదేవులపల్లి గ్రామ శివారు గౌస్‌తండాలో కూతుర్ని అపహరించారని ఆవేశంతో ఇంటిపై దాడి చేసి పత్తి పంటను తగలబెట్టిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బానోత్ బద్రు చిన్న కొడుకు బానోతుమోహన్ ఇదే తండాకు చెందిన వివాహిత మహిళ అయిన బానోతు చంటి కూతురు బాణోతు మౌనికను ఎక్కడికో తీసుకొని వెళ్ళాడని అనుమానంతో చంటితో పాటు బంధువులు అయిన కొంతమంది వ్యక్తులు బద్రు ఇంటిపై దాడి చేసి ఇంట్లో సామాన్లు ధ్వంసం చేసి ఇంట్లో ఉన్న పత్తికి నిప్పు పెట్టి ఆస్తి నష్టం కలిగించినట్టు తెలిపారు.బాధితుడు భద్రు ఫిర్యాదు ఇవ్వగాబానోతు చంటి,కుటుంబసభ్యులపై ఎస్సై యాదవేందర్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు కార్పొరేట్ విద్యనందిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-మోతె

విద్యార్థులకు కార్పొరేట్ విద్యను తమ ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.సోమవారం మండలపరిధిలోని జడ్పీహెచ్‌ఎస్ నామవరం పాఠశాల అభివృద్ధికి రూ.33 లక్షలు, ఉర్లుగొండ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు రూ. 70 లక్షలు,ప్రాథమిక పాఠశాలకు రూ.6 లక్షలు, తుమ్మగూడెం పాఠశాలకు రూ.38 లక్షలు, నర్సాపురం పాఠశాలకు రూ. 35 లక్షలు, రాయికుంటతండా పాఠశాలకు రూ.6 లక్షలు,కూడలి పాఠశాలకు రూ.6.80 లక్షల నిధులతో పాఠశాలలకు అదనపు గదులు ,మౌలిక సదుపాయాలు కోసం ఆయా పాఠశాలలను మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మెదటి విడత చేపట్టే పనులను ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల మండల అధ్యక్షులు శీలం సైదులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పొనుగోటి నర్సింహారావు, ఎంపీటీసీల ఫోరం మండలఅధ్యక్షులు కాంపాటి వెంకన్న పాల్గొన్నారు.

పచ్చని మొక్కలు ప్రగతికి సోపానాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పచ్చని మొక్కలు పర్యావరణ ప్రగతికి సోపానాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని ఆర్ అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఆవరణలో జరిగిన హరితహారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 శాతం నుండి ఏడు శాతానికి పచ్చదనం పెంచిందన్నారు.మొక్కలు పెంచడం వల్ల పర్యావరణ సమతుల్యంగా ఉంటుందన్నారు.వర్షపాతం పెరుగుతుందన్నారు.రేడియేషన్ తగ్గుతుందని, భవిష్యత్ తరాల వారికి మొక్కలు ఎంతగానో ఉపయోగపడ్తాయన్నారు.ప్రతి వ్యక్తి కూడా తమ ఇండ్ల ముందు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు .మొక్కలను మనం సంరక్షిస్తే మొక్కలు మానవాళిని సంరక్షిస్తాయని తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లిఅర్చనరవి, వైస్‌చైర్మెన్ నాగేశ్వర్‌రావు, కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ శ్రీనివాస్, కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, గాయత్రి, భాస్కర్, దొంగరి మంగమ్మ, హెచ్‌ఎం లతీఫ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హరిత తెలంగాణలో భాగస్వాములు కావాలి

● రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నాగారం

ఆకుపచ్చ తెలంగాణ ఉద్యమంలో పిల్లల నుండి వయోవృద్ధుల వరకు అందరూ భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలపరిధిలోని ఈటూరు గ్రామ శివారులో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పాలకుల హయాంలో ధ్వంసమైన పర్యావరణాన్ని చూశామన్నారు. స్వరాష్ట్ర పరి పాలనలో 9 ఏండ్ల 273.33 కోట్ల నాటిన మొక్కలు నేడు చెట్లుగా మారి స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిస్తున్నాయని తెలిపారు.సీఎం కేసీఆర్ దార్శనిక ఆలోచనతో ఏడున్నర శాతం గ్రీన్ రెవల్యూషన్ సాధించి దేశంలో రికార్డు నెల కొల్పామని తెలిపారు.భవిష్యత్ తరాలకు ఆస్తులతో పాటు మొక్కలను అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భవిష్యత్ తరానికి మంచి వాతావరణాన్ని ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్,జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్‌రావు, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్, కలెక్టర్ వెంకట్రావు పీడీ కిరణ్‌కుమార్, ఏపీడీ పెంటయ్య, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్,ఎంపీపీ కూరంమణివెంకన్న, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల,తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీడీవో జి.శోభారాణి, డీఈ కొండయ్య,విద్యుత్ ఏఈ మహేందర్,ఈటూరు గ్రామసర్పంచ్ పేరాల సరిత యాదగిరి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ధరణిలో లోపాలను సవరించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ధరణిలో లోపాలను సవరించి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు.ప్రభుత్వం రైతుల రుణాలు ఒకేసారి మాఫీ చేసి కొత్తగా బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలన్నారు.ధరణిలో ఉన్న సమస్యలను సవరించి భూములను రిసర్వే చేసి కొత్త రికార్డులు రూపొందించి ఇబ్బందుల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.అకాలవర్షాలకు నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ నర్సయ్య, నిడికొండ శ్రీను,బత్తినేని శ్రీను,నాగుల్‌మీరా,ఏసుపాదం,మాతంగి ప్రసాద్,పుల్లయ్య పాల్గొన్నారు.

సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ -బీబీనగర్



మండల పరిధిలోని జైనపల్లి గ్రామపంచాయతీ కి చెందిన నిధులు గ్రామ సర్పంచ్ మోరిగాడి బాల మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ నక్కిర్తి రమేష్, పంచాయతీ కార్యదర్శి నోముల గిరిధర్ రెడ్డి అక్రమంగా నిధులు దుర్వినియోగం చేశారని సోమవారం పంచాయతీ వార్డు సభ్యులు జిల్లా కలెక్టర్‌కు అలాగే జిల్లా పంచాయతీరాజ్ అధికారికి ఫిర్యాదు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పలు అభివృద్ధి పనులు కోసం గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు కలిసి చేసిన తీర్మానం కాకుండా వాలిష్టానుసారంగా డబ్బులు డ్రా చేసి దుర్వినియోగం చేశారు. కావున వారి పైన విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని దుర్వినియోగమైన పంచాయతీ నిధులు తిరిగి పంచాయతీ ఖాతాలో జమ చేయాలని వారు కోరారు, ఫిర్యాదు చేసిన వారిలో వార్డు సభ్యులు గంగారు శ్రీనివాస్, నక్కిర్తి హరిబాబు, పొట్ట కరుణాకర్, భానోదయ భాస్కర్, సోమ నిర్మల గణేష్, తంతరపల్లి రాజమణి రమేష్‌పాల్గొన్నారు.

వయోజన విద్య కేంద్రాల సందర్శన



నవతెలంగాణ - భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో 100శాతం అక్షరాస్యత సాధించడం కోసం ఏర్పాటు చేసిన వయోజన విద్య కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర వయోజన విద్య శాఖ డైరెక్టర్ ఉషారాణి స్థానిక గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి కలిసి సందర్శించారు. ముందుగా సర్పంచ్ , గ్రామస్తులతో సమావేశమై గ్రామ అక్షరాస్యత స్థాయిని పరిశీలించి అక్షరాస్యత ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించారు. అనంతరం గ్రామంలోని ఏర్పాటు చేసిన వయోజన విద్య కేంద్రాలను సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. అభ్యాసకులు ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో వాలంటీర్లను, గ్రామ ప్రజలు సహకారంతో 100శాతం అక్షరాస్యత సాధించేందుకు జిల్లాలోని మొట్టమొదటి అక్షరాస్యత సాధించిన గ్రామంగా పేరు తీసుకురావాలని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి , నల్లగొండ జిల్లా వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు గణేష్ , రాష్ట్ర వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు వీరభద్రరావు, ప్రసాద్, నరసింహారెడ్డి వి మమత , వాలంటీరులు అరుణ్ సిబ్బంది మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి జుబేర్ పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ఆయన 30 ఫిర్యాదులను ప్రజల నుండి స్వీకరించారు. రెవెన్యూ శాఖ 26, ఎక్సైజ్ శాఖ, పశుసంవర్ధక శాఖ, అటవీ శాఖ, వైద్య శాఖ ఒకొక్కటి చొప్పున వచ్చినట్లు తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం సరికాదు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

బీసీ రుణాల పేరిట దరఖాస్తారులను తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం సరికాదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ అన్నారు.సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం వినతిపత్రం అందజేశారు. బీసీ రుణాలకు చివరి తేదీ సమీపిస్తున్న వేలాదిగా దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. బీసీ రుణాలంటేనే అధికారులకు చిన్న చూపు సర్వర్ ల బిజీ పేరిట సర్టిఫికెట్లు ఎప్పుడు జారి చేస్తారో తెలియని గందరగోళంలో లబ్ధిదారులు ఉన్నారన్నారు. మీ సేవలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని అర్హులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి కృష్ణారెడ్డి, శ్రీనివాస్, రాజేష్, లబ్దిదారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మోత్కూర్ మార్కెట్ కార్యదర్శిగా ఉమామహేశ్వరరావు

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా కోవూరు ఉమామహేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కార్యదర్శిగా పనిచేసిన ఎదుళ్ల వెంకటేశ్వర్ రెడ్డి గ్రేడ్-3 నుంచి గ్రేడ్-2 కార్యదర్శిగా పదోన్నతిపై రంగారెడ్డి జిల్లా వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా వెళ్లారు. ఆయన స్థానంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా పనిచేస్తున్న ఉమామహేశ్వరరావు బదిలీపై ఇక్కడకు వచ్చారు. కార్యదర్శి ఉమామహేశ్వరరావుకు మోత్కూర్ తో పాటు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ఇన్చార్జ్ కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. ఉమామహేశ్వరరావు గతంలో మోత్కూర్ మార్కెట్ కార్యదర్శిగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి పనిచేయడంతో పాటు మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ -మోత్కూరు



మోత్కూర్ లోని శ్రీ విద్యానికేతన్ హైస్కూల్ 2001-02 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఆ పాఠశాల ఆవరణలో నిర్వహించారు. 21 ఏండ్ల తర్వాత కలుసుకున్న ఆనాటి స్నేహితులంతా ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఇదే బ్యాచ్‌కు చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీకాంతాచారితో పాటు వివిధ కారణాలతో చనిపోయిన తోటి విద్యార్థులు ఇటుకల రాజేందర్, బుంగ సతీష్, పల్లం సంతోష్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ తో పాటు తమకు చదువు చెప్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-మోత్కూర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను, చేస్తున్న అభివృద్ధిని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్ కోరారు. మండల విస్తృత స్థాయి సమావేశం సోమవారం మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించారు.ఈ సమావేశంలో బీజేపీ మండల ఇన్చార్జ్ గౌరు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు బయ్యని రాజు, నాయకులు దీటి సందీప్, జింకల మల్లయ్య కొండల్, గుంటి సతీష్, రాము యాదవ్, చింతల నర్సిరెడ్డి, దయాకర్ రెడ్డి, అండెం సుధాకర్ రెడ్డి, నోముల వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- మోత్కూర్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్ర గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, ఓబీసీ మండల అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న గౌడ్, నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ముద్దం జయశ్రీ, అంబటి విజయ్ కుమార్, లింగాల నర్సిరెడ్డి, తీగల నర్సింహారెడ్డి, బుంగపట్ల యకయ్య, నిమ్మల శ్రీనివాస్, గూడూరు సత్యనారాయణరెడ్డి, మెంట యాదగిరి, అన్నెపు నర్సింహ, బందెల రవి, కందుకూరి మురళి, తొట్ల యాదగిరి, కోల శ్రీనివాస్, వంగరి రాములు, బద్దం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : సకల జనులకు, సబండ వర్గానికి కాంగ్రెస్ పార్టీ ఆశాజ్యోతి అని, నేడు అందరూ కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారని మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో అధికారం చేపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేసిన పాదయాత్ర చేసి దేశం ఎదుర్కొంటున్న సమస్యలను, దేశ ప్రజల కష్టాలను తెలుసుకున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఎజాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకు శివ, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బట్టె కృష్ణమూర్తి, మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సంగిశెట్టి బాబు, మండల కాంగ్రెస్ నాయకులు మేడి శంకరయ్య, నోముల లింగస్వామి, గుండాల రమేష్, నామ నంది అశోక్, కంచి మల్లేష్, మహమ్మద్ రిజ్వాన్, మొహమ్మద్ ఇంతియాజ్, సురేష్, సతీష్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో 23వ ఇందిరానగర్ లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ 53వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెండే లాల్ రాజ్ జిల్లా దళిత కాంగ్రెస్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు గోదా రాహుల్ గౌడ్, వడపర్తి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు నిర్మల రేణుక అలివేలు యాదమ్మ బుజ్జి నర్మదా ఎల్లమ్మ మంగ సావిత్రి విజయ, లక్ష్మమ్మ, పోచమ్మ సుధా చంద్రన పాల్గొన్నారు.


మరుగుదొడ్లు ప్రారంభం

నవతెలంగాణ-బొమ్మలరామారం

లేడీస్ సర్కిల్ ఇండియా సంస్థ వారి ఆధ్వర్యంలో మండలంలోని తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల కోసం నూతనంగా నిర్మించిన టాయిలెట్స్‌లను ఆ సంస్థ ప్రతినిధులు శేషమ్ సబర్వాల్, ఆచల్ గుప్తా, సోనాల్, గురుప్రియలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తాము సాధ్యమైనంతవరకు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం లేడీస్ సర్కిల్ ఇండియా సంస్థ గ్రాఫిటీ వాల్ ఆవిష్కరించి విద్యార్థులకు చాక్లెట్లు, స్వీట్లు, కూల్ డ్రింక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలతి, గ్రామ పెద్దలు పల్లె బాల నరసింహ, ఉప సర్పంచ్ దండు యాదగిరి, రాబిన్ హుడ్ ఆర్మీ ప్రతినిధులు భాస్కర్, జగదీష్, పాఠశాల ఉపాధ్యాయులు సేవ, శ్రీహరి అయ్యంగార్, సంధ్య, నీయంత, కవిత తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు సన్మానం

నవతెలంగాణ - భువనగిరి



ఈ నెల 17,18తేదీల్లో భువనగిరిలో నిర్వహించిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర మహా సభలు విజయవంతం చేసిన న్యాయ వాదులను సోమవారం భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, ఐలూ రాష్ట్ర కార్యదర్శి ఎండి. ఇస్మాయిల్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అఖిలభారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర మూడవ మహాసభల కోసం కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి జిల్లా కమిటీ తరపున అభినందనలు తెలుపుతూ వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి. బాలకృష్ణ రెడ్డి.శెట్టి శ్రీకాంత్. పి. లింగా రెడ్డి. నర్సింహ రెడ్డి. నర్సింహ యాదవ్. రాజశేఖర్ రెడ్డి. బాబు రావు. శ్రీనివాస్ రెడ్డి. స్వామి పాల్గొన్నారు.

స్వర్ణకార సంఘ భవనానికి నిధులు మంజూరు హర్షణీయం

నవతెలంగాణ -రామన్నపేట

స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండల స్వర్ణకార సంగం నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం హర్షణీయమని మండల స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి అన్నారు. సోమవారం మండల స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నకిరేకల్ క్యాంప్ ఆఫీసులో ఆయనను తెలుసుకొని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ చారి మాట్లాడుతూ వినతి పత్రం ఇచ్చిన వెనువెంటనే ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పది లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారని తెలిపారు. మండల పరిధిలోని స్వర్ణకార సంఘం భవనం శిథిలావస్థకు చేరి సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందికరంగా ఉందనితెలిపారు. సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మారోజు అనంతాచారి, స్వర్ణకార సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు చొల్లేటి చంద్రశేఖరాచారి, ఆకవరపు శ్రీనివాసచారి, శ్రీరామోజు నరసింహచారి, మారోజు రాఘవాచారి, రామోజు నాగభూషణాచారి, కొల్లోజు నరసింహచారి (సుచిత్ర ఆర్ట్స్), కంజోజు పాండురంగ చారి, చెల్లేటి ప్రభాకరాచారి, కన్నెకంటి ప్రభాకరాచారి, తంగెళ్లపల్లి అంజయ్యచారి, కూరెళ్ల రామకృష్ణ చారి, కూరెళ్ల కనకాచారి, మారోజు వెంకటేశ్వర్లుచారి, భాస్కరాచారి, చంద్రమౌళి చారి, పిన్నోజు వెంకటేశ్వర్లు చారి, చెల్లేటి నరేష్ చారి, కన్నెకంటి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

తగ్గని భానుడి భగభగలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మృగశిర కార్తి వెళ్లి రెండు వారాలు గడుస్తున్నప్పటికీ తగ్గని భానుడి భగభగలు, పాఠశాలలు, కళాశాలలు తెరుచుకున్నప్పటికీ వెళ్లలేని స్థితిలో విద్యార్థులు. ఆలేరు పట్టణంలో ఈ నెల 12వ తేదీ నుండి పాఠశాలలు, తెచ్చుకున్నప్పటికీ విద్యార్థుల హాజరు శాతం పెరగడం లేదు. కొన్ని హాస్టల్లో తెచ్చుకున్నప్పటికీ విద్యార్థుల హాజరు లేకపోవడంతో వార్డెన్ సిబ్బంది క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు.మరికొన్ని హాస్టళ్ల ఎండ తీవ్రతతో మూసే ఉన్నాయి. ఆలేరు పట్టణంలోని పలు రోడ్లు ఎండలకు నిర్మానుష్యంగా మారాయి.



జూన్ 19వ తేదీ 20 తేదీల్లో సోమ, మంగళవారాల్లోనూ పరిస్థితి తీవ్రంగానే ఉంటుందంటూ భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రజలను అప్రమత్తం చేసింది. రెండు రోజులూ తీవ్రమైన వడగాలులు వీచే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. ప్రధానంగా సోమవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 44 డిగ్రీల సెల్సియస్‌ను తాకే అవకాశం ఉందంటూ 'ఆరెంజ్' హెచ్చరికలు జారీ చేసింది. ఈ సందర్భంగా ప్రజలంతా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.సోమవారం అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో,ఎండలోకి వెళ్లకపోవడం మేలని పరిశోధకులు చెబుతున్నారు.ఇంటి నుంచి బయటకు వెళ్తే తప్పనిసరిగా తలకు వస్త్రం చుట్టుకోవాలి. దాహం అనిపించకపోయినా నీళ్లు తాగాలి. 'డీహైడ్రేషన్'కు గురికాకుండా చూసుకోవాలి.ప్రధానంగా అనారోగ్యంతో బాధపడేవారు ఇంట్లో ఉన్నప్పటికీ తగిన విశ్రాంతి తీసుకోవాలి. వృద్ధులు, చిన్నారుల ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్త వహించాలి. ఇంట్లో తయారుచేసుకునే ద్రవ పదార్థాలు, మజ్జిగ, నిమ్మరసం, లస్సీ వంటివాటిని సేవించాలి.మంగళవారం కూడా జాగ్రత్తలు పాటించాలి. వదులు దుస్తులు ధరించాలి. ఎండలోకి వెళ్తే రక్షణగా గొడుగు తీసుకెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారు.

ఘనంగా హరిత దినోత్సవం


చిట్యాలటౌన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం హరిత దినోత్సవం సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ శివనేనిగూడెంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ జాడల అది మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గరెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మెన్ మెండె సైదులు, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వనం పెరిగితేనే.. సాఫీగా జీవనం

రీజినల్ కోఆర్డినేటర్ హెచ్.అరుణ కుమారి

నార్కట్‌పల్లి : వనం పెరిగితేనే సాఫీగా జీవనం సాగుతుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల నల్లగొండ రీజినల్ కోఆర్డినేటర్ హెచ్.అరుణ కుమారి పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల చెరువుగట్టులో జరిగిన హరితహారం కార్యక్రమానికి విచ్చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

దేవరకొండ: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేవరకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఆలంపల్లి నర్సింహ మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య పట్టణం పరిధిలో గల యజ్ఞ శ్రీ లేఔట్‌లో పట్టణ ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రహత్ అలీ ,కౌన్సిలర్స్ రయిస్, భూదేవి, రజియా సుల్తానా, శ్రీధర్‌గౌడ్, నాయకులు సైదులు, థౌఫిక్, ఇలియాస్, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, మెప్మా ఆర్‌పీలు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఉన్నటువంటి కొండమల్లేపల్లి, గుమ్మడవల్లి, చింతకుంట్ల,పెండ్లిపాకల ,ధోనియాల, సిప పల్లి, గిడ తండా, చెన్నంనేనిపల్లి జోగ్య తండా, దేవరోని తండ, గౌరీ కుంట తండా, రామనగుండ్ల తండా ,గన్యానాయక్ తండ , కేష్యా తండా, గుర్రపు తండా, జానుగాని తండా, ఫకీర్ పురం కోల్ ముంతల్ పహాడ్, ఆంబోతు తండ, ధోనియాల, కొత్తాని తండా తదితర గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్ల, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో మొక్కలు నాటి నీళ్ళు పోసి ఘనంగా హరితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో బాల్రాజురెడ్డి, తాసిల్దార్ మహేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వార్డ్ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ల పరిధిలో హరితోత్సవ కార్యక్రమం

నల్లగొండ : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో తెలంగాణ హరితోత్సవ


నల్లగొండ

దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు. గుర్రంపోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రొబేషనరీ ఐపీఎస్ శేషాద్రినిరెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే. ప్రసాదరావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంతరావు, అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐలు,ఆర్ ఐలు, ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

నాంపల్లి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం హరితహారంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని స్వాములవారి లింగోటంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, సర్పంచ్ అంగిరేకుల పాండు, ఎంపీటీసీ బెక్కం రమేష్, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, నాంపల్లి మండల కేంద్రంలో పిఏసిఎస్ డైరెక్టర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, ఆరోగ్య, ఐకెపి, గ్రామపంచాయతీ సిబ్బంది, పసునూరు గ్రామంలో సర్పంచ్ పోగుల దివ్య రెడ్డి, తిరుమలగిరి సర్పంచ్ ఏరెడ్ల సంజీవరెడ్డి, చల్లవానికుంట సర్పంచ్ రాబోతూ దేవేంద్ర, గట్ల మల్లేపల్లి సర్పంచ్ నాగులవంచ శ్రీలత, బుసిపాక లీలప్రియాలు పాల్గొని హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఇతర శాఖల సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే శేషు కుమార్, ఏపీవో ఇర్మియ, ఈసీ వివేక్ సాగర్, పంచాయతీ కార్యదర్శులు సత్తార్, జావేద్, మంజుల, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో హరితోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంపీపీ బాలాజీనాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు మెంబర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రిగూడ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో తెలంగాణ హరితోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామపంచాయతీ ఆవరణలో మరియు రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని సరంపేట గ్రామంలో నిర్వహించిన హరితోత్సవ వేడుకలకు ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి హాజరై ఎంపీడీవో జే.వెంకటేశ్వర్‌రావుతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కేతపల్లి



తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కొత్తగా తీసుకొచ్చిన ధరణిలోని 20 రకాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కోట లింగయ్య డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ ఎస్.మధుసూదన్‌రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోట లింగయ్య మాట్లాడుతూ ధరణి వల్ల భూ సమస్యలు పరిష్కరించకపోగా సమస్యలు ఎక్కువవుతున్నాయని పేర్కొన్నారు. భూమి ఎక్కువగా ఉన్న వారికి తక్కువగా.. తక్కువగా ఉన్న వారికి ఎక్కువగా ధరణి చూపిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధరణి వల్ల ఏర్పడే సమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతు సంఘం మండల కార్యదర్శి చెరుకు సత్తయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, ఏ.సుధీర్ ఉన్నారు.

కొనసాగుతున్న గిరిజన చైతన్య పాద యాత్ర

నవతెలంగాణ -తిరుమలగిరి సాగర్

జయవీర్ తల పెట్టిన గిరిజన చైతన్య పాదయాత్ర ఆరో రోజుకు చేరుకుంది .దీనిలో బాగంగా సోమవారం తిమ్మాయపాలెం, చెన్నాయిపాలెం ,తునికినూతల , కిచ్చ తండా గరకనెట్ తండా ,డొక్కల బావి తండా వరకు కొనసాగింది .ప్రజలు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జై వీ రెడ్డికి తలపాక ధరింపజేసి డబ్బులు కళానుత్యాలతో పూలతో ఘనంగా స్వాగతం పలికారు .ఈ సందర్భంగా తునికినూతల తండాలోఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే ఈ తండాకు ఇండ్లు, రోడ్లు, కరెంటు, బోర్లు లాంటి మౌలిక సదుపాయాలను కల్పించింది అన్నారు. మరోకసారి డబ్బుల మూటతో అబద్ధాల మాటలతో మీ ముందుకు రాబోతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మీరే బుద్ధి చెప్పాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అవుతున్న గిరిజనులకు చేసింది ఏమీ లేదని తెలిపజేశారు .ఈ పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డిలిగేట్ నెంబర్ కర్నాటి లింగారెడ్డి, యూత్ జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కలసాని చంద్రశేఖర్ ,నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు మేరావత్ ముని నాయక్, మండల ఉపాధ్యక్షుడు లాలునాయక్ హాలియా పట్టణాధ్యక్షుడు వెంపటి శ్రీను కెలావత్ నగేష్ నాయక్ ,బాలకృష్ణతదితరులు పాల్గొన్నారు.



బండ నరసింహారెడ్డికి డాక్టరేట్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం గణిత విభాగం అధ్యాపకులు డాక్టర్ మద్దిలేటి పర్యవేక్షణలో 'ఏ న్యూమరికల్ అప్రోచ్ టు ఎమ్ హెచ్ డి నానో ఫ్లూయిడ్ ఫ్లో ప్రాబ్లమ్స్ ఓవర్ ఏ స్ట్రెచ్చింగ్ షీట్ విత్ హీట్ అండ్ మాస్ ట్రాన్సర్' అనే అంశంపై పరిశోధన చేసి పరిశోధన పత్రాన్ని సమర్పించి. గణిత విభాగంలో బండ నరసింహారెడ్డి సోమవారం. డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఆచార్య హరి సింగ్ నాయక్ , ఆచార్య శివరాం రెడ్డి సమక్షంలో తన పరిశోధన అంశాలను వివరిస్తూ వైవ వోస్ ఎదుర్కొన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు ఏసీల వినియోగం, ఇంధన అవసరాల కొరకు అను రియాక్టర్లలో వెలువడే ఉష్ణోగ్రతల తగ్గింపునకు వాడే నానో ఫ్లూయిడ్స్ పనితీరును పసి కట్టడం ద్వారా పర్యావరణ హితమైన నాణ్యమైన పరికరాలను అందించడంలో ఉపయుక్తంగా ఉంటున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి, రిజిస్టర్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, గణిత విభాగ అధిపతి డాక్టర్ హైమావతి, డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ శ్రీనివాస్, రామచంద్రు ఇతర అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

విద్య ప్రామాణికతను పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్రంలో ప్రయివేట్ పాఠశాలలో విద్య ప్రామాణికతను పాటించకుండా నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ డిమాండ్ చేశారు. అనేక పాఠశాలలో విద్య ప్రామాణికతను గురించి అవగాహన లేకుండా, సామాజిక అవసరాలు కల్పించకుండా అధిక ఫీజుల దోపిడీ, అర్హులైన ఉపాధ్యాయులు లేకుండా నడుపుతున్న విద్య వ్యవస్థలపై చర్యలు తీసుకొని పేద, మధ్య తరగతివర్గాల పిల్లలకు పూర్తిస్థాయి విద్య అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆకారపు అజయ్, వంగూరి గోవి, మంగళగిరి వేణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఎస్‌డీఎఫ్ నుండి మంజూరైన 20 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను సోమవారం నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఏరెడ్ల సంజీవరెడ్డి, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ బెక్కం రమేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.శేషు కుమార్, పంచాయతీరాజ్ ఏఈ సతీష్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శీలం జగన్మోహన్‌రెడ్డి, గజ్జల శివారెడ్డి, తుమ్మలపల్లి గోపాల్‌రెడ్డి, పల్లేటి కర్నాకర్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-దేవరకొండ

గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ మండలం మర్రిచెట్టు తండాలో గిరివికాసం క్రింద మంజూరైన బోర్ డ్రిల్లింగ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గిరిజనుల జీవితంలో వెలుగులు నింపింది సీఎం కేసీఆర్ అన్నారు. గిరివికాసం పథకంతో గిరిజన రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను నాయక్, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, ఇస్లావత్ లక్ష్మణ్, మాచర్ల అంజయ్య, ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్, వాడిత్య బాలు, బొడ్డుపల్లి కృష్ణ, ఎంపీడీవ శర్మ, ఏపీవో రామచంద్రం, బావోజీ, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ టీచర్లను పర్మినెంట్ ఉద్యోగస్తులుగా గుర్తించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలో కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో పనిచేస్తున్న కంప్యూటర్ టీచర్లను పర్మినెంట్ (సీఆర్టీ) క్యాజువల్ రిలీఫ్ టీచర్లుగా గుర్తించాలని కోరుతూ సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఈమెయిల్ ద్వారా లేక పంపించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని క్రమబద్ధీకరించి వీరి వేతనాలలో వ్యత్యాసం లేకుండా సమాన పనికి సమాన వేతనం పర్మినెంట్ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా ఇవ్వాలని ఈయన సందర్భంగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని శాఖల వారిని క్రమబద్ధీకరణ చేసినట్లుగానే వీరిని పర్మినెంట్ చేసి ఆదుకోవాలి పేర్కొన్నారు.

వంట కార్మికులకు పెంచిన వేతనాలు ఇవ్వాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త కార్యక్రమములో భాగముగా, నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం, డిఇఓ, కార్యాలయము ముందు సోమవారం పాఠశాల వంట కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ వంట కార్మికులకు వేతనాలను బకాయిలతో సహా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దానితో పాటుగా కొన్ని నెలలుగా వంట కార్మికుల ఖాతాలలో వంట బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు, జమ కాలేదన్నారు. అధికారులను అడిగితే బడ్జెట్ రాలేదు అంటున్నారు తప్ప, ఖాతాలలో జమ కాలేదు అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వంట కార్మికులకు వేతనాలు కూడా పెంచవలసిన అవసరం ఉందన్నారు. అనేక సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో ఉన్న 54 వేల మంది వంట కార్మికులు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వరి, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి విశ్వనాధులు లెనిన్, వెంకటమ్మ, మరియమ్మ, బిక్షమ్మ, సత్యవతి, గోవిందమ్మ,లక్ష్మమ్మ, ఈశ్వరమ్మ పున్నమ్మ, పద్మ, గౌసియా, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



రాహుల్ గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జయంతి వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంపీ. ఉత్తమకుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస నేత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలోని ప్రజలంతా రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయి పేద ప్రజల కష్టాలను తీర్చి దేశాన్ని మరింత అభివృద్ధి పదంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగిళ్ల రాజు, జి. గౌతమ్, విజయ రామారావు, హనుమంతు, సాగర్ రెడ్డి, రవికుమార్, నరసింహ, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ సెల్ మండల అధ్యక్షుల నియామకం

మునుగోడు నియోజకవర్గం ఓబీసీ మండల అధ్యక్షులు నియామకం సోమవారం ఓబీసీ సెల్ చైర్మన్ జిల్లపల్లి పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మర్రిగూడ మండలానికి భీమనపల్లి కృష్ణయాదవ్, మునుగోడుకు చోల్లేటి నరసింహచారి, చండూరు గండూరు నరసింహ ముదిరాజ్, చండూరు రూరల్ బురుకల దశరథ గౌడ్‌లను నియమించారు. నియామక పత్రాలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత చేతుల మీదుగా అందజేశారు.

ఆకుపచ్చ తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యం

రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్‌గౌడ్

నవతెలంగాణ-చండూరు

ఆకుపచ్చ తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టారని రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం కార్యక్రమం చండూరు మండలంలోని పుల్లెంల, బంగారుగడ్డ గ్రామాల్లో కల్లు గీత కార్మిక కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పాల్గొని ఖర్జూర, ఈత చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ జిల్లా సూపరింటెండెంట్ సంతోష్, ఎక్సైజ్ సీఐ మల్లయ్య, ఎస్ఐ గురువయ్య, ఎస్ఐ అఖిల్, పుల్లెంల సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి, బంగారుగడ్డ సర్పంచ్ పల్లె వెంకటేశం గౌడ్, బీఆర్ఎస్ మండలనాయకులు బొడ్డు సతీష్‌గౌడ్, చెర్కు లింగంగౌడ్, బొబ్బల శ్రీనివాసరెడ్డి, కల్లుగీత పనివారల సంఘం నాయకుడు పల్లె శంకర్ గౌడ్, పాలకూర రాములు, గండు కేశవులుగౌడ్, బోయపెల్లి శంకరయ్యగౌడ్, నకరికంటి రాములు, ఇరిగి హరికాంత్, పోల్లే లోకేష్, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అందించే లక్ష రూపాయల రుణాల తేదీని పొడిగించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీలకు అందించే లక్ష రూపాయల రుణాల వెబ్ సైట్ తేదీని పొడిగించాలి అని రజక సంఘం జిల్లా అధ్యక్షులు చెరుకు పెద్దులు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేఖర్లతో . మాట్లాడుతూ చేతివృత్తిదారులకు లక్ష రూపాయల రుణాలను ఇస్తామని చెప్పి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అతి తొందరలో వెబ్ సైట్ క్లోజ్ చేయడం చాలా బాధాకరమైన విషయం అని పేర్కొన్నారు. ,చాలామంది కులం ,ఆదాయం సంబంధించిన సర్టిఫికెట్లు తీసుకునే లోపే ఆన్లైన్ వెబ్ సైట్ ఆపేయడం వలన చాలామంది అభ్యర్థులు దరఖాస్తు ను మీసేవ సెంటర్లో దరఖాస్తు చేసుకోక నష్టపోతున్నారు ఇప్పటికైనా ప్రజలను మభ్య పెట్టకుండా ఆన్లైన్ వెబ్ సైట్ ఓపెన్ చేసి ప్రజలకు అప్లై చేసుకునే విధంగా అవకాశం కల్పించి పొడిగించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఫీజుల దోపిడి అరికట్టాలి

- **ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతి**

నవతెలంగాణ-దేవరకొండ

ప్రయివేట్ పాఠశాలలో ఫీజుల దోపిడి అరికట్టాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలో నోటీస్ బోర్డ్‌లలో ఫీజుల పట్టికను ఏర్పాటు చేసి పెట్టాలని, యూనిఫాం, పుస్తకాల పేరిట దోపిడీని అరికట్టాలి డిమాండ్ చేశారు. పట్టణ వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాని చెప్పుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు చేయిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో ప్రారంభమైనప్పటి నుండి ప్రయివేట్ పాఠశాలల్లో యూనిఫాంలు, పుస్తకాలు అమ్ముతూ వేలాది రూపాయలు దోచుకుంటున్నారని, దీనిపైన విద్యా యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు కుర్ర రాహుల్, దీపావత్ శ్రావణ్, నేనావత్ చందు, దొడ్డ శరత్, నవీన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



విద్య దినోత్సవంలోనైనా సమస్యలపై హామీనివ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 20న నిర్వహించనున్న విద్య దినోత్సవంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇవ్వాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరత్‌నాయక్ కోరారు. సోమవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలో సంవత్సరాల తరబడి పేర్కొపోయిన సమస్యలు పరిష్కారం చూపుతూ ప్రకటన చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విషయమై సీఎం హామీ ఇస్తారని ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో ఉద్యోగ సంఘం నాయకులు మక్ల నాయక్, శంకర్ నాయక్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూకి గిరిజన అభివృద్ధి శాఖ రూ. 20 కోట్ల రూపాయల చేయూత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో గిరిజన అభివృద్ధిశాఖ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి ఎస్‌టీ సబ్ ప్లాన్ నిధుల నుండి బాలురు, బాలికల హాస్టల్స్ నిర్మాణం కోసం రూ .20 కోట్ల రూపాయల మంజూరు చేసినట్టు రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులో జరిగిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన ఉత్సవాల్లో గిరిజన అభివృద్ధి శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా రిజిస్ట్రార్, ఓఎస్‌డి ఆచార్య అలువాల రవి సంబంధిత అనుమతి పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావులు తెలంగాణ ప్రభుత్వానికి, గిరిజన సంక్షేమ శాఖ వాత్సల్యంతో విశ్వవిద్యాలయ అభివృద్ధికి చేయూత అందించినందుకుగాను కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పనులను పూర్తిగా తన పూర్తిచేసి రాబోవు విద్యా సంవత్సరాల్లో విద్యార్థులకు మరిన్ని సౌకర్యవంతమైన సదుపాయాలు అందుబాటులోకి రానున్నట్లు పేర్కొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌లో శ్రీమన్నాథ్‌రెడ్డి ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో పట్టణంలోని కృష్ణ కాలనీకి చెందిన గార్లపాటి పాపిరెడ్డి కవిత దంపతుల కుమారుడు గార్లపాటి శ్రీమన్నారాయణరెడ్డి ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా 64 ర్యాంకు సాధించాడు. దీంతో తల్లిదండ్రులు వర్షం వ్యక్తం చేశారు. తమ కుమారుడు చిన్నప్పటి నుంచి చదువులో ముందుండేవాడని తెలిపారు. టీఎస్ ఎంసెట్‌లో 226వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు.

భట్టి విక్రమార్క పాదయాత్రలో తోపులాట

నకిరేకల్ : సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో చేరుకున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీలోని ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న కొండేటి మల్లయ్య, దైద రవీందర్, వేదాసు శ్రీధర్ ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తున్న సందర్భంలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సంబంధించిన డీజే పాటను వేయడంతో కోమటిరెడ్డి వర్గీయులు ఒకింత జోష్‌కు గురవడంతో స్వల్పంగా తోపులాట జరిగింది. పరిస్థితిని గమనించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆ ఓపెన్ టాప్ జీపు ఎక్కకుండా దానికి ఎదురుగా ఉన్న మరొక ఓపెన్ టాప్ జీప్ ఎక్కి ప్రసంగించారు. ఈ సందర్భంలో టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్ ఇరువురు భట్టి ఉన్న వాహనం ఎక్కే ప్రయత్నంలో తోపులాట జరిగింది. చివరకు డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ పరిస్థితిని గమనించడంతో వారు వాహనంలో ఎక్కారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్ మాత్రం అదే వాహనంలోనే ఉండిపోయారు.

ఎంజీయూలో నైపుణ్య అభివృద్ధి కోర్సులకు శ్రీకారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కోటి ఆశలతో కొంగ్రొత్త ఆలోచనలతో కొత్త కళాశాలలో ప్రవేశిస్తున్న విద్యార్థులకు మారుతున్న ప్రపంచ సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా పోటీ తత్వాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను తయారు చేయుటకు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలో నాలుగు సంవత్సరాల వ్యవధిలో బీఎస్సీ కంప్యూటర్స్ ఆనర్స్ , బీకాం ఆనర్స్ కోర్సులతో పాటు మూడు సంవత్సరాల వ్యవధిలో బిబిఏ లాజిస్టిక్స్ కోర్సులను 2023 - 24 విద్యా సంవత్సరంలో వివిధ కళాశాలల నందు ప్రారంభిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని విద్యార్థులు ఈ అవకాశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తమకు తాము నైపుణ్యాలను సమానముపార్జించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలలో స్థిరపడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరుతూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పేర్కొన్నారు.

నియామక పత్రాలు అందజేత

నవతెలంగాణ-చండూర్

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచన మేరకు చండూరు మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల ప్రెసిడెంట్‌గా బుర్కల దశరథగౌడ్, చండూర్ పట్టణ మున్సిపల్ బీసీ సెల్ అధ్యక్షుడుగా గండూరి నర్సింహ ముదిరాజ్‌లకు జిల్లా బీసీ చైర్మన్ జిల్లపల్లి పరమేష్ సోమవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన మునుగోడు ఇన్‌చార్జి పాల్వాయి స్రవంతి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు పున్న కైలాష్, రాపోలు జయప్రకాశ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, మాజీ ఎంపీటీసీ నేర్లకంటి రవికుమార్, మేకల సాగర్‌రెడ్డి, సోము లింగస్వామి, గంటెకంపు అశోక్ పాల్గొన్నారు.

కళాశాల ఆవరణలో మార్కెట్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

పట్టణ నడిబొడ్డులో ఉన్న ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న సమీకృత వెజ్,నాన్ వెజ్ మార్కెట్‌ను ఉపసంహరించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ఆయన మాట్లాడారు. కళాశాల ఆవరణంలో మున్సిపాలిటీ అధికారులు, నియోజకవర్గస్థాయి ప్రజా ప్రతినిధులు వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ నుంచి కళాశాల యజమాన్యానికి, విద్యార్థులకు, స్థానిక ప్రజాసంఘాల ప్రతినిధులకు, ఎలాంటి సమాచారం లేదన్నారు. కళాశాల ఆవరణలో మార్కెట్ ఏర్పాటు చేయడం సమంజసం కాదని తెలిపారు. మార్కెట్ రద్దు చేయనట్లయితే అఖిలపక్ష పార్టీల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి రద్దు చేసేంతవరకు ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు, ప్రజా సంఘాల జేపీసీ దేవరకొండ డివిజన్ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ నియోజకవర్గం నాయకులు చోల్లేటి భాస్కరాచారి, రాచమల్ల నాగయ్య , తోటపల్లి శ్రీను, ముదిరాజ్ కప్పరి శీను, ముత్తు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష రుణమాఫీ వెంటనే చేయాలి

నవతెలంగాణ-కేతపల్లి

తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి లూరుదు మారయ్య డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా లూరుదు మారయ్య మాట్లాడుతూ రైతులు బ్యాంకులలో వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య, చెరుకు సత్తయ్య, ఆదిమల్ల సుధీర్, సిహెచ్. శ్రీనయ్య, జటంగి లింగయ్య, శ్రీధర్, కే.వెంకన్న, ఏ.కిరణ్, రవితేజ ఉన్నారు.

అనారోగ్యంతో బీఆర్ఎస్ నాయకులు మృతి

పరామర్శించిన ఎమ్మెల్యే కంచర్ల

నవతెలంగాణ-నల్లగొండ

బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మద్ బషీరుద్దీన్ సోదరులు ఎంజె వెజిటేబుల్ మార్కెటింగ్ కంపెనీ యజమాని మహమ్మద్ రహీముద్దీన్ బాబా అనారోగ్యంతో సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక రివర్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించారు. నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి హాస్పిటల్లో వారి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటాలి

నవతెలంగాణ-నకిరేకల్

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతో మొక్కలు నాటాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని నోముల గ్రామంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, క్లస్టర్ ఏపీ డి బాలకృష్ణ, ఎంపీడీవో అండాలు,ఎంపీవో రమణయ్య, కో ఆప్షన్ సభ్యులు కాసింఖాన్, ప్రత్యేక అధికారి మల్లేష్ గ్రామ కార్యదర్శి రమేష్, నాయకులు జంగయ్యగౌడ్, యల్మకంటి జానయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.